నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 9, జూన్ 2023 16 పేజీలు



## 5 నెలల్లో అధికారంలోకి కాంగ్రెస్ : భట్టి విక్రమార్క





16లో...

# చెరువుల పండుగకు కదిలిన ఊరూ వాడా



- బోనాలు, బతుకమ్మలతో భారీ ఊరేగింపు
- కట్ట మైసమ్మ, చెరువు నీటికి పూజలు
- సహపంక్తి భోజనాలు

ప్రభాతవార్త, సూర్యాపేట : సాగు నీటి ప్రాజెక్టు లేనప్పుడు ఎక్కువగా వ్యవసాయ భూములు సాగు నీటి వనరులైన చెరువులు, బావుల కింద వరి, ఇతర పంటలు సాగు చేసేవారు. రాష్ట్రంలో చెరువులు, కాకతీయుల కాలంలో నిర్మించిన సంగతి తెలిసిందే. చెరువుల విస్తీర్ణం ప్రకారం వాటి కింద రైతులు భూములు సాగు చేసేవారు. కొన్ని చెరువుల కింద 200 ఎకరాలు, మరికొన్ని చెరువుల కింద 300-500 ఎకరాలు సాగు అయ్యేవి. వరితో పాటు మెట్ట పంటలైన కంది, పెసర, మొక్కజొన్న, వేరుశెనగ, పత్తి తదితర పంటలు సాగు చేస్తూ జీవనం సాగించేవారు. చెరువులపై ఆధారపడి రైతులు పంటలు సాగు చేసే రోజుల్లో వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో అదునులో కురిసేవి. ఫలితంగా రైతులకు అంతగా ఇబ్బంది కలగలేదు. రాను రాను నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టులు నిర్మించడంలో లక్షల ఎకరాల భూములు ప్రాజెక్టుల కింద సాగు చేశారు. వ్యవసాయ బోర్లు కూడా నిర్మించుకుని పంటలు పండించుకుంటున్న పరిస్థితులు నేటికీ స్పష్టంగా

2 లో..

## లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టుల నిర్మాణం



- పిల్లలమర్రి చెరువుపై ట్యాంక్ బండ్ నిర్మాణం
- రూ. 20 కోట్లతో మూసీ మరమ్మత్తులు
- చెరువుల పండుగలో మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట : లక్ష కోట్ల రూపాయల వ్యయంతో అనుకున్న సమయానికి రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించి జాతీయ స్థాయిలో చరిత్ర సృష్టించిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామంలో సుబ్బ సముద్రంలో గురువారం చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంతో బీడు భూములకు మహర్దశ కలిగిందన్నారు. 50 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరిగిందన్నారు. పిల్లలమర్రి చెరువుపై మినీ ట్యాంక్‌బండ్ నిర్మించేందుకు

2లో...

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు దుర్మరణం.. ఒకరికి గాయాలు..



చిట్యాల రూరల్, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడగా వారిని హైదరాబాద్ సనత్ నగర్ వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదానికి సంబంధించి సీఐ శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని

2 లో..

## పట్ట పగలు భారీ చోరీ

యాభై తులాల బంగారం, 8 లక్షల నగదు అపహరణ



చిట్యాల ప్రభాతవార్త : పట్టపగలు భారీ చోరీ సంఘటన చిట్యాలలో చోటుచేసుకుంది. జాతీయ రహదారికి అనుకుని ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వెంచర్‌లో గంజి రామ్మూర్తి ఇంట్లో పట్టపగలు చోరీ జరిగింది. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం బంధువుల ఇంట్లో శుభకార్యం కోసం కోదాడ వెళ్లి తిరిగి సాయంత్రం చిట్యాలకు చేరుకున్నారు. గేటు తీసి ఉండడంతో అనుమానపడి రామ్మూర్తి ఇంట్లోకి వెళ్లి చూడగా దొంగతనం జరిగిందని నిర్ధారించుకున్నాడు. 50 తులాల బంగారం, 8 లక్షల నగదు చోరీ జరిగింది. పోలీసులకు సమాచారం అందించగా నల్గొండ డిఎస్‌పి నరసింహారెడ్డి, సిఐ శివరామిరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలిం క్లూస్ టీంను పిలిపించి విచారిస్తున్నారు.

# చెరువుల పండుగకు కదిలిన ఊరూ వాడా





మొదటి పేజీ తరువాయి

కనిపిస్తున్నాయి. ఎప్పుడైతే ప్రాజెక్టులు, బోర్లు నిర్మించుకుని సాగు చేయడం ప్రారంభించారో చెరువుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో రైతులు నష్టపోయారు. చెరువుల్లో పూడిక, చెత్త చెదారం పేరుకుపోయి, చెరువు కట్టలు బలహీనంగా ఉండి తూములు సక్రమంగా లేకపోవడంతో నీరు వృధాగా పోవడం తదితర సమస్యలు ఉత్పన్నమై గ్రామాల్లో నిర్మించిన చెరువుల లక్ష్యం దెబ్బతింది. ఈ క్రమంలోనే 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మిషన్ కాకతీయ(మన ఊరు - మన చెరువు) కార్యక్రమాన్ని మొదటి దశ 2015, మార్చి 15న ప్రారంభించింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పాత చెరువులో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. కాకతీయ రాజులు తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన రోజుల్లో చెరువులు, కాలువలను నిర్మించారు. అందుకు గుర్తుగా మిషన్ కాకతీయగా సీఎం కెసిఆర్ నామకరణం చేశారు. చెరువులకు పూర్వ వైభవాన్ని కల్పించారు. రాష్ట్రంలోని చెరువులు, కాలువలు నీటితో కళకళలాడాలనే ఉద్దేశ్యంతో 46,531 చెరువులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసింది. 1956లో 70 వేల చెరువులు ఉండగా 2014 నాటికి 46,531 చెరువులు మిగిలి ఉన్నాయి. నిర్వహణ లేక కొన్ని చెరువులు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో మిషన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ చేపట్టగా పూర్వ వైభవం ఏర్పడింది. ఈ క్రమంలోనే తెలంగాణ రా ష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ఊరూరా చెరువుల పండగ ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద ఎత్తున చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లాలో 1071 చెరువులు ఉన్నాయి. ఆయా చెరువుల వద్ద పదేళ్ల పండుగ వేడుకలు వైభవోపేతంగా చేపట్టారు. పండుగ శోభ నెలకొంది. జిల్లాలో 23 మండలాలు 475 గ్రామాలు ఉన్నాయి. గ్రామాల్లో డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని చేపట్టగా జనాన్ని తరలించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సఫలీకృతమయ్యారు. చెరువు కట్టలపై ముగ్గులు వేశారు. మామిడాకు తోరణాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. కట్ట మైసమ్మ, చెరువు నీటికి పూజలు చేశారు. వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటాలు, పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ కవి గోరేటి వెంకన్న రాసిన చెరువోయి మా ఊరి చెరువు తదితర పాటలు వినిపించారు. నీటి పారుదల శాఖ సాధించిన ప్రగతికి సంబంధించి ఫ్లెక్సీలు చెరువుల వద్ద ఏర్పాటు చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. చెరువుల వద్దకు వచ్చిన వారంతా సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఊరూరా చెరువుల పండుగ నిర్వహణకు నియమించిన అధికారులు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. చెరువుల వల్ల కలుగుతున్న ప్రయోజనాలు అధికారులు వివరించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో సాధించిన విజయాలను తెలియజేశారు. ప్రభుత్వం చెరువుల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి చేపట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలను ఈ పండుగకు హాజరైన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు వివరించారు. సూర్యాపేట మండలం పిల్లలమర్రి, పెన్‌పహాడ్ మండలం మాచారంలో జరిగిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

# లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టుల నిర్మాణం



మొదటి పేజీ తరువాయి

కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రెండేళ్లలో సుబ్బ సముద్రానికి సురక్షిత నీరు వస్తుందన్నారు. రూ. 20 కోట్లతో మూసీ మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. చేపల పెంపకంలోనూ తెలంగాణ రికార్డు నెలకొల్పిందన్నారు. నీటి పారుదల రంగంలో అసాధారణ విజయాలు, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడ్డాయన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం, విద్యుత్, నీటి పారుదల తదితర రంగాల్లో ఎన్నో విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుబ్బ సముద్రం జలానికి మంత్రి జగదీష్‌రెడ్డి గంగా హారతి ఇచ్చారు. పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి భిక్షం, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జాయింట్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, నీటి పారుదల అధికారి రమేష్‌బాబు, డీఈ భద్రునాయక్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాలయం

చౌటుప్పల్, జూన్ 8 ప్రభాతవార్త



రోటరీ గ్లోబల్ విజార్డ్స్ పుష్పగిరి కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో చౌటుప్పల్‌లో రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన నేత్రాలయాన్ని గురువారం రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ సమీప గ్రామాలకు చెందిన సూమారు లక్ష మందికి కంటి వైద్య పరీక్షలు, ఆపరేషన్లు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. కమ్యూనిటి హెల్త్ వర్కర్లు ఈ ప్రాంతంలో పర్యటించి ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలపై అవగాహన కల్పించి చికిత్సల కోసం నేత్రాలయానికి తీసుకువస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యరమకంలో రోటరీ గ్లోబల్ విజార్డ్స్ ప్రసిడెంట్ ఫణిమాలిని పోరూరి, కార్యదర్శి శ్రీవర్ధన్ గంట, ప్రాజెక్టు ప్రైమరీ కాంటాక్ట్ సురేష్ కుమార్, పోరూరి, పుష్పగిరి కంటి ఆస్పరతి వైస్ చైర్మన్ డా॥విశాల్ గోవింద హరి, ఆరేషన్ ఐసైట్ ఇండియా లక్ష్మీమూర్తి, సుకన్య, వెంకటరాజు, సాయికుమార్, ఉమామహేశ్వరీ తదితరులున్నారు.



# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం





మొదటి పేజీ తరువాయి

సనత్‌నగర్‌కు చెందిన డ్రైవర్ గా పనిచేసే ఎండీ నయీం అతని స్నేహితులైన సయ్యద్ మిస్బావుద్దీన్(అమీర్), మహ్మద్ యూసుఫ్ హుస్సేన్, ఎండీ సలీంలతో కలసి సూర్యాపేటకు వెళ్లి ఏపీ 09 బీహెచ్5443 కారులో తిరిగి హైదరాబాదుకు బయలుదేరారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్దకు రాగానే వీరంతా ప్రయాణిస్తున్న కారు అతివేగంగా వెళ్తూ ముందుగా వెళ్తున్న మరో కారును ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో కారును ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్ ను దాటి హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే రహదారిలోకి దూసుకెళ్లింది. ఈక్రమంలో కారు ముందు ఉన్న కంటెయినర్ డ్రైవర్ కూడా అయోమయానికి గురై వాహనాన్ని డివైడర్ దాటి హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే లారీని ఢీకొట్టింది. ఈఘటనలో వీరి కారును రెండు లారీలు ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జయి కారులో ఉన్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈప్రమాదంలో సయ్యద్ మిస్బావుద్దీన్(అమీర్) (50) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా ఎండీ నయీం(40), మహ్మద్ యూసుఫ్ హుస్సేన్ (47) అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. గాయపడిన ఎండీ సలీంను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.





# సిపిఐ ప్రజా గర్జన గోడ పత్రిక ఆవిష్కరణ

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

జూన్ 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి కోరారు. గురువారం మండలంలోని తొండ గ్రామంలో సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో సింగరేణి ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి ఉన్నత విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, ఎల్ఐసి, రైల్వే టెలికాం, విమాన సంస్థలు, రక్షణ రంగాలను ప్రైవేటీకరణ చేయవద్దని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పది లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు. కృష్ణ గోదావరి నదుల నిర్వహణపై కృష్ణ గోదావరి



నదుల మేనేజ్‌మెంట్ బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ వారి కాలంలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని, ఉపాధిహామీ పథకాన్ని 100 రోజుల నుంచి 150 రోజులకు పెంచాలని, పెట్రోల్, డీజిల్ లీటర్ ధరను 50 రూపాయలు, 40 రూపాయలుగా, వంట గ్యాస్ ధరను 500 రూపాయలుగా సామాన్యులకు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంట భీమా సౌకర్యాలు కల్పించాలని, రైతులకు వడ్డీ లేని రుణం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి రూ.3000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మిట్ చేయాలని రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం కింద కేంద్రం నిధులను జోడించి ఒక్కో ఇంటికి 10 లక్షలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తిప్పరాల శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎక్బాల్, నాగులగాని మల్లయ్య, సత్తయ్య, కనుక అశోక్, కుదురుపాక ఉప్పలయ్య, ఫయాజ్, బొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పట్ల వివక్షతను విడనాడాలి

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

బాలికల పట్ల వివక్షతను విడనాడాలని అబ్బాయి అమ్మాయి సమానమేనని సమాజంలో అందరూ ఒకటేనని ఆడ మగ బేధం చూపరాదని ఆడపిల్లలను తక్కువగా చూడరాదని సర్పంచ్ శోభ శ్రీనివాస్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో మార్పు సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్, దళిత ఉమెన్స్ కలెక్టివ్ వారి సహకారంతో లింగ వివక్షత బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల మీద అమానత ఆత్యాచారాల వ్యవహారాలు రుద్ద రాదని సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు తగదని బాలికల హక్కుల కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులో బాలికలకు పెండ్లీళ్లు చేయవద్దని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కిషోర బాలికల కమిటీని ఎన్నుకున్నారు. బాలికలు ఆరోగ్య సూత్రాలు అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ అందించిన శానిటరీ



నాప్కిన్స్‌ను అందజేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యులు విప్లవ్‌కుమార్, ఏఎన్ఎం సంధ్య, అంగనివాడీ కార్యకర్తలు పుష్పలత, అనిత, ఆశా కార్యకర్తలు శోభరాణి, స్వప్న, సునిత తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపాల్టీలో దశాబ్ది ఉత్సవాలు

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను మున్సిపాల్టీలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాల్టీలో ఉన్న పెద్ద చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ చెరువుల వద్ద ఉన్న కట్టమైసమ్మకు బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం మహిళలు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలాగా బతుకమ్మలతో ఆటలాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ దేశంలో నెంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని కెసిఆర్ సబ్బండ జాతులకు అనేక సంక్షేమ పథకాలు తెస్తూ అందరి అభివృద్ధి కోసమే అహర్నిషలు కృషి చేస్తున్న వ్యక్తి కెసిఆర్ అని ఆమె అన్నారు. రైతులకు రైతు భీమా, రైతు బంధు, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, దళిత బంధు ఇప్పుడు చేతివృత్తులకు లక్ష రూపాయల సహాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఇలాంటి బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు జ్యోతి, శ్రీలత, ప్రియలత, సరిత, అనసూయ, మున్సిపల్ సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు మండలంలోని తొండ, వెలిశాల, జలాల్‌పురం, కోక్యనాయక్ తండా, కెఆర్‌కె తండా, కోట్య తండా, గుండెపురి, బండ్లపల్లి, తాటిపాముల, మామిడాల, చింతలకుంట తండా, మొండి చింత తండా, రాఘవపురం గ్రామపంచాయతీ పరిధిలో మరియు తిరుమలగిరి మున్సిపాల్టీలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలుచ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని చెరువు కట్టల వద్ద భారీగా పూజలు నిర్వహించి కట్ట మైసమ్మల వద్ద కొబ్బరికాలయలు కొట్టి వేడుకలు చేశారు.



ఈసందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వాల కన్నా కెసిఆర్ ప్రభుత్వం పజల పక్షాన ఉంటూ కాళేశ్వరం జలాలతో చెరువులు కుంటలు నింపి బీడు భూములను జలాలతో పంట భూమిగా మార్చారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌కు మాతృ వియోగం

*తుంగతుర్తి 08 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి మాతృమూర్తి మనోహరమ్మ(91) అనారోగ్యంతో గురువారం మరణి ంచారు. ఈ మేరకు ఆమె పార్థివదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములుగౌడ్, నాయకులు కటకం వెంకటేశ్వర్లు, తునికి సాయిలు, ప్రసాద్, మనోజ్, సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పసునూరులో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు


*నాగారం 08 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురు వారం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంగళహారతులతో స్వామి వార్లకు నీరాజనం పలికి కొబ్బరికాయలు కొట్టారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ భగవంతున్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సాలయ్య, ఆలయ కమిటీ చైర్మెన్ పొదిల రమేష్, వైస్ చైర్మెన్ బిక్కి శ్రీను, గుండు శ్రీను, కమిటీ సభ్యులు నల్లగంటి మల్లయ్య, చిత్తలూరి వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద వృద్ధాశ్రమం సేవలు అభినందనీయం

*సూర్యాపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త*



వివేకానంద వృద్ధాశ్రమం నందు వయోవృద్ధులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం దురాజ్‌పల్లిలోని వివేకానంద వృద్ధాశ్రమం నందు ఏసి సూట్ రూమ్ బిల్డింగ్‌ల నిర్మాణం కొరకు జరిగిన శంఖుస్థాపన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధాశ్రమంలో ఇంటిని తలపించే వాతావరణం, వయోవృద్ధులకు మానసిక ధైర్యం అందిస్తున్న ఆశ్రమం ట్రస్టు చైర్మన్ సవరాల సత్యనారాయణకు, ట్రస్టు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వృద్ధాశ్రమం ట్రస్టు చైర్మన్ సవరాల సత్యనారాయణ, కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, జాటోతు మకట్‌లాల్, మీలా వంశీ, దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఆశ్రమం ట్రస్టు సెక్రటరీ తల్లాడ కృష్ణమూర్తి, ట్రెజరర్ బండి శ్రీనివాస్, కోటగిరి రాధాకృష్ణ, పోలా రాధాకృష్ణ, ఇరుగు కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొమరబండలో వర్షాధార ప్రాంత విస్తీర్ణ సర్వే

కోదాడ రూరల్, జూన్ 8 ప్రభాతవార్త



వర్షాధార ప్రాంత విస్తీర్ణం సర్వేలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామాని ్న జిల్లా పర్యవేక్షణ అధికారి జ్ఞానేశ్వర్ సంద రి ్శంచారు. వ్యవసాయ పంటలు, చెరువులు, కుంటలు, బోర్లు, బావులతో పాటు వర్షాధార పంట విస్తీర్ణాన్ని అధికారులు, రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పాలెం రజిని, వ్యవసాయ విస్తరణాధికారి చాంద్‌బీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి

నడిగూడెం, జూన్ 8 ప్రభాతవార్త



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. సర్పంచ్ దేవబత్తిని వెంకటన ర్సయ్య మాట్లాడుతూ బడి ఈడు పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరా లన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడి ఈడు పిల్లలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. భిక్షం, శ్రీనివాస రావు, సైదారావు, సిఆర్‌పి రామారావు, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, లాల్‌మహ్మద్, సుధాకర్, సామ్రాజ్యం, అనసూయ, రాణి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ కార్యక్రమం

అనంతగిరి, జూన్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వ హించారు. ముందస్తుగా అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకున్నారు. కట్ట మైసమ్మకు, చెరువు నీటికి ప్రత్యేక పూజలు చేపట్టారు. చెరువు కట్టలను ఆకర్షణీయంగా అలంకరించారు. సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతిపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో విజయ లక్ష్మి, ఎంపీవో జగదీష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపి టిసిలు, వైద్య సిబ్బంది, సంఘబంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉమెన్ చెస్ సెలక్షన్స్

సూర్యాపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగాం క్రాస్ రోడ్డులోని టిటిడి కళ్యాణ మండపంలో ఈ నెల 10, 11 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉమెన్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్. సతీష్‌కుమార్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 10 గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చి గెలుపొందిన వారిలో నలుగురిని గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే నేషనల్ టోర్నమెంట్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 85550 08996, 93947 53343 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

# మండలంలో ఘనంగా చెరువుల పండుగ

నడిగూడెం, జూన్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వ హించారు. ముందస్తుగా అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లోని చెరువుల వద్ద వైభవోపేతంగా చెరువుల ప ండుగ చేపట్టారు. బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకున్నారు. కట్ట మైసమ్మకు, చెరువు నీటికి ప్రత్యేక పూజలు చేపట్టారు. చెరువు కట్టలను ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాటా ్లడుతూ మిషన్ కాకతీయతో చెరువులకు మహర్దశ కలిగిందన్నారు. చెరువుల పున రుద్దరణతో జలకళను సంతరించు కున్నా యన్నారు. నీటి పారుదల శాఖలో ప్రభుత్వం ఎన్నో విజయాలను సాధించిందన్నారు. సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతిపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, గండ మల్ల స్వరూపా వెంకన్న, దేవబత్తిని వెంకటనర్సయ్య, అనసూర్యమ్మ, దొడ్డి మానస నర్సింహారావు, పగ డాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, యాతాకుల వీరస్వామి, చంద్ర య్య, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఎంపిటిసిలు, పంచాయితీ కార్య దర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలి

సూర్యాపేట రూరల్, జూన్ 8 ప్రభాతవార్త



సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేసి ఏవో శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సువెన్ ఫార్మాను 1989లో జాస్తి వెంకటేశ్వరరావు కోటి రూపాయల పెట్టుబడితో 10 ఎకరాల్లో విస్తరింపి ఇక్కడ వచ్చిన లాభాలతో ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో అనేక ఫార్మా కంపెనీలు స్థాపించా డన్నారు. అమాయక గిరిజనుల వద్ద నుండి ఎకరం తక్కువ ధరలతో కొనుగోలు చేసి 100 ఎకరాలు చేసి ఆ కంపెనీకి రూ. 6500 కోట్లకు విదేశీ కంపెనీకి అమ్ముకుని అమాయక గిరి జనులను మోసం చేశాడని విమర్శించారు. 2018 నుండి మరో ప్లాంట్ ఓపెన్ చేయాలని ప్రయత్నిస్తున్నాడని, ఇది పొరపాటున బ్లాస్ట్ అయితే చుట్టూ 10 కిలోమీటర్లు స్మశానం అవుతుందన్నారు. దీంతో పాటు ఇక్కడ ఉన్న భూమి, గాలి, నీరు కాలుష్యమై పండే పంటలు కలుషితమై ప్రజలు కిడ్నీ, ఊపిరితిత్తుల ఇతర వ్యాధులతో బాధపడ తారన్నారు. జాస్తి వెంకటేశ్వర రావు లాభం రూ. 6500 కోట్లలో సగభాగం రూ. 3250 కోట్లు కంపెనీ వల్ల నష్ట పోయిన బాధిత కుటుంబాలకు ఇవ్వాలన్నారు. తక్షణమే ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, భూక్యా రాంజీ, చంద్రకళ, సంతోషిమాతా, జీవన్, వాజీద్, వీరబాబు, సింహాద్రి, మానస, శైలజ, పద్మ, పుష్ప, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా వృద్ధ అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, జూన్ 8 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన వి. ప్రేమ్ శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర ్భంగా ఆయన మిత్రుడైన నర్సింహాపురం గ్రామానికి చెందిన నారాయణ కాలేజిలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న కిన్నెర నాగరాజు సహకారంతో ఆశ్రమంలో ఉన్న వృద్ధులు, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తమ పుట్టిన రోజు, వివాహ శుభకార్యాలు ఇతర కార్యక్రమాల సందర్భంగా అనాధా శ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనాధ, వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, దాతృత్వం గల దాతలు ఆశ్రమాలకు అవసరమైన వివిధ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కిన్నెర నాగరాజును అభినందించి ప్రేమ్ శ్రీనివాసరావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10న కోదాడ కోర్టులో నిర్వహించే మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్యలు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమంలో రాజీపడదగిన కేసులలో రాజీ చేసుకుని కక్షిదారులు తమ సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ మెగా లోక్‌అదాలత్ నిర్వహణ కోసం సభ్యులుగా పీడీఎం కోర్టుకు తమ్మినేని హనుమంతరావు, ఆవుల మల్లికార్జునరావులను, ఏడీఎం కోర్టుకు ఎన్. పద ్మ, ఎం. సంధ్యలను లోక్ అదాలత్ సభ్యులుగా నియమించినట్లు ప్రకటనలో జడ్జి శ్యామ్‌సుందర్ తెలిపారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎంపి పొంగులేటి

కోదాడ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ఉపా ధ్యక్షులు పోటు రంగా రావు, మాధవిల కుమార్తె జీవని వివాహం సంద ర్భంగా గురువారం వారి నివాసంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధువును ఆశీర ్వదించారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, వక్కవంతుల విజయ్‌కుమార్, ఎలగందుల నరసయ్య, కర్రి సుబ్బారావు, మార్తి మాధవరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, సంగిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**నిడమనూరు, జూన్ 8 (ప్రభాతవార్త)**

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని మండల విద్యా శాఖ అధికారి బాలునాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో బాలునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మన ఊరు - మన బడి కార్యక్రమంతో మౌళిక వసతులు మెరుగుపడ్డాయన్నారు. గత ఏడాది విద్యార్థుల నమోదులో పాఠశాల మండలంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ ఏడాది కూడా అదే ఒరవడిని కొనసాగిస్తుందని ఆకాంక్షించారు. బడి ఈడు పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి



చర్యలు తీసుకుంటున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురుకుల, మోడల్ స్కూల్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు సంబంధించి కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీను కుమార్, ఉపాధ్యాయులు ఝాన్సీ, విజయలక్ష్మి, వాలంటీర్ స్వాతి, ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఒకరికి జైలు శిక్ష, రూ.6 వేల జరిమానా

**తుంగతుర్తి 08 (ప్రభాతవార్త)**

దాడి కేసులో నిందితుడు వజ్జె లింగయ్యకు ఒక సంవత్సరం 3 నెలల పాటు జైలు శిక్ష మరియు రూ.6 వేల జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి రాచర్ల శాలిని గురువారం తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే తిరుమలగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన వజ్జె లింగయ్య, వజ్జె పరమేష్‌లు సెప్టెంబర్ 2015లో భూమి పంచాయతీ విషయంలో నేరస్తుడైన వజ్జె లింగయ్య తన తమ్ముడు వజ్జె పరమేష్‌ను గొడ్డలితో దాడి చేయగా అప్పటి ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు దాడి రుజువు కావడంతో ఒక సంవత్సరం మూడు నెలల పాటు జైలు శిక్షతో పాటు రూ.6 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హేమలత వాదోపవాదనల తదుపరి తీర్పు వెల్లడించడమైంది.

## మండలంలో ఘనంగా చెరువుల పండుగ

**నిడమనూరు, జూన్ 8 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఊరూరా చెరువుల పండుగ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ ఏర్పాట్ల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో కలిసి ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు బోనాలు, బతుకమ్మలతో కలిసి కట్ట మైసమ్మకు, చెరువు నీటికి పూజలు చేశారు. మండలంలో 12 చెరువులు ఉండగా ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకుని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ ప్రమీల, సర్పంచ్ మేరెడ్డి పుష్పలత రాధాకృష్ణ, ఉపసర్పంచ్ లక్ష్మీ నరేష్, ఎంపిటిసి రాణి రమేష్, వ్యవసాయాధికారి ముని కృష్ణయ్య, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ప్రతాప్‌నాయక్, సర్పంచ్‌లు జ్యోతి శివమారయ్య, అల్లం శ్రీను, కార్యదర్శులు లింగయ్య, సుజాత, కోమటి వెంకన్న, శివ, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

ఫోటో టిఎంజి 10 పూజలు చేస్తున్న నాయకులు

**తుంగతుర్తి 08 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్ని చెరువులలో ఘనంగా చెరువు పండుగను నిర్వహించారు. ఈ మేరకు చెరువుల వద్ద ఉన్న కట్ట మైసమ్మ, పోతరాజులకు ఘనంఅ పూజలు చేసి చెరువుల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు, బోనాలతో డప్పు చప్పుళ్లతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాళేశ్వరం జలాలతో మండే ఎండలో కూడా నిండు కుండలా చెరువులు మత్తడి దూకుతున్నాయని అన్నారు. బీడు భూములు కూడా సస్యశ్యామలంగా మారాయని అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు నీళ్ల అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. దీంతో దేశంలోనే వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని ఏడారిగా మార్చారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ఎంతో కష్టపడి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఎమ్మెల్యే కిషోర్ కృషి వల్ల ఈ ప్రాంతానికి నీళ్ల వస్తున్నాయని అన్నారు.



అనంతరం ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములుగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామచంద్రారెడ్డి, చందా వెంకన్న, పద్మ, సత్యనారాయణ, పూలమ్మ, విరోజి, మామిడి వెంకన్న, గుగులోతు వెంకన్నతో పాటు ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

**కనగల్, జూన్ 8 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. మండల పరిధిలోని ఎం. గౌరారం గ్రామంలోని ఎర్రగుంట (ఊరచెరువు)తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని చెరువుల వద్ద వైభవోపేతంగా చెరువుల ప ండుగ చేపట్టారు. బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకున్నారు. కట్ట మైసమ్మకు, చెరువు నీటికి ప్రత్యేక పూజలు చేపట్టారు. చెరువు కట్టలను ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతిపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగోన్నతి బాధ్యతను పెంచుతుంది

**సూర్యాపేట రూరల్, జూన్ 8 (ప్రభాతవార్త)**



జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు నందు పనిచేస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, రమేష్, ఆంజనేయులు, అంజిరెడ్డి, సీతా రాములు, రాంబాబు, నరేష్, లింగానాయక్, నరేందర్‌లకు హెడ్‌కాని స్టేబుల్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన వారికి జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఉత్తర్వులు అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉద్యోగ నిర్వహణలో ప్రమోషన్ పొందడం అనేది బాధ్యతలను పెంచుతుందన్నారు. అంచనాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేసి తోటి వారికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు రాంచందర్‌గౌడ్, జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ అడ్మిన్ ఆర్ఐ శ్రీనివాసరావు ఉన్నారు.

## పేద కుటుంబానికి సర్పంచ్ ఆర్థికసాయం

**నాగారం 08 (ప్రభాతవార్త)**



నాగారం మండలంలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన దాసరి సందీప్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పేరబోయినగూడెం సర్పంచ్ తిగుళ్ల స్వరూప-ప్రశాంత్ గురువారం సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పది వేల రూపాయలు నగదు ఆర్థికసాయం అందజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. వారి వెంట దాసరి రమేష్, చాగంటి శ్రీను, వీరేష్, భిక్షం, శాంతికుమార్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా ఊరూరా చెరువుల పండుగ

**కొండమల్లేపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త)**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ దూరదృష్టితో వెనువెంటనే చేపట్టిన బృహత్తరమైన పథకం మిషన్ కాకతీయతో చెర్వుల మహర్దశ ఏర్పడింది. మండల వ్యాప్తంగా ఊరూరా చెర్వుల పండుగ మహోత్సవాలు ఘనంగా ఓ పండుగలా నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజారెడ్డి, తహశీల్దార్ మహేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, సర్పంచులు గండబోయిన లింగం యాదవ్, ఇస్లావత్ రాకేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఊరూరా చెరువుల పండుగ

**నూతనకల్ 08 (ప్రభాతవార్త)**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్ని చెరువులలో ఘనంగా చెరువు పండుగను నిర్వహించారు. ఈ మేరకు చెరువుల వద్ద ఉన్న కట్ట మైసమ్మ, పోతరాజులకు ఘనంగా పూజలు చేసి చెరువుల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు, బోనాలతో, డప్పు చప్పుళ్లతో ఘనంగా ఊరేగింపు నిర్వ హించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్నల్ సంతోష్‌బాబు విగ్రహావిష్కరణ

కోదాడ రూరల్, జూన్ 8 ప్రభాతవార్త

దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కల్నల్ సంతోష్‌బాబు అని నల్లగొ ండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి భారత జాతిని కాపాడిన వీరజవాన్లకు దేశం ఎప్పుడూ రుణ పడి ఉంటుందని, రుణం తీర్చుకోలేని త్యాగా లను దేశానికి అందించిన ఘనత వీం జవాన్ల దేనన్నారు. తాను, దివంగత కల్నల్ సంతోష్‌బాబు నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థులం కావడం తనకు గర్వకారణమన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు,



బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డిలు మాట్లాడుతూ యువత సంతోష్‌బాబు లాంటి వీర జవాన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన లక్ష్యాలతో ఎదగాలన్నారు. వీర జవాన్ సంతోష్‌బాబు తల్లిదండ్రులకు దేశం రుణపడి ఉంటుందని, వారికి తగిన గౌరవం ప్రభుత్వం ద్వారా ప్రజల ద్వారా దక్కాలని, దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ముత్త వరపు పాండురంగారావు, అనంత గిరి, చిలుకూరు జడ్పీటీసిలు కొణతం ఉమా శ్రీనివాస్, బొలిశెట్టి శిరీష నాగేంద్ర బాబు, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, ఆర్యవైశ్య సంఘం నాయ కులు వెంపటి మధు, గరిణె శ్రీధర్, వంగవీటి శ్రీనివాస రావు, వాసవి క్లబ్ కార్యదర్శి ఇరుకుళ్ల రామకృష్ణ, సంతోష్, చక్రవర్తి, యాదా నాగేశ్వర రావు, అయిత రాములు, వంగవీటి వెంకట గురుమూర్తి, వెంపటి మధుసూదన్, జగిని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 8 ప్రభాతవార్త



మండలంలోని గోపాలపురం గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్ట మహోత్ సవానికి ముఖ్య అతిధిగా శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి హాజరై బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ పూజా కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సైదిరెడ్డి మాట్లాడుతూ బొడ్రాయిని గ్రామ మంచికోసం, గ్రామ ప్రజలకు మంచి జరగాలని నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపిటిసి చీకూరి రాజారావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయాలి

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఎంఎ రిజ్వీ

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ఈ నెల 14న నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఎంఎ రిజ్వీ జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగ స్వామ్యంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో వైద్య ఆరోగ్య దినో త్సవాన్ని నిర్వహించి వైద్య ప్రగతిపై కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. 7 నుండి 9 నెలల గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్‌ను పంపిణీ చేయాలన్నారు. ఆశా కార్యకర్తలకు చీరెలు పంపిణీ చేయాలన్నారు. ఉత్తమ వైద్య సేవలం దించిన వైద్యులకు ప్రశంసా పత్రాలు ఇవ్వాలన్నారు. ఈ వేడుకల్లో వైద్యాధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



మాట్లా డుతూ వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటలకు ర్యాలీలు, చేస్తూ సభా వేదిక వద్దకు చేరుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో కెసిఆర్ కిట్స్, ఆరోగ్య మహిళ, కంటి వెలుగుపై శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ప్రగతిపై డాక్యుమెంటేషన్ ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, డిఎంహెచ్‌వో డాక్టర్ కోట చలం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ మురళీధర్‌రెడ్డి, డాక్టర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరురా చెరువు పండుగను పారదర్శకంగా చేపట్టాలి

## -పిడి కాళిందని

వెంకటాద్రిపాలెం(మిర్యాలగూడరూరల్). జూన్ 8 ప్రభాతవార్త



తెలంగాణ అవిర్భా దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఊరురా చెరువు పండుగను పాదర్శకంగా చేపట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి కాళిందిని అన్నారు. ఊరురా చెరువు పండుగ సందర్భంగా గురువారం మిర్యాలగూ మండలం వెంకటాద్రిపాలెంలోని కానుగకుంట చెరువును నీటిపారుదలశాఖ డిఈతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు కట్లను పరిశీలించి జరుగు తున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. చెరువుకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు, బతుకమ్మ, బోనాలు అటపాటలతో మహిళలు తెలంగాణ సంస్కృతిని తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి సహా సంక్తిభోజనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, ఇంచార్జి ఎపిఓ కళావతి, టిఎ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి బీరవోలు రవీందర్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి: మున్సిపల్ చైర్‌పర్సన్





సూర్యాపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పబ్లిక్ క్లబ్ గార్డెన్స్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మృగశిర కార్తె సందర్భంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఆమెను ప్రారంభి ంచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రోత్సహించిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సారథ్యంలో సూర్యాపేట మత్స్య కారులకు, సొసైటీల ద్వారా చెరువులో ఉచితంగా చేప పిల్లలు అందజేసి ఆదాయాన్ని పెంచి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. అనంతరం ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి చేపలతో చేసిన వంటకాలను రుచి చూసి అభినందించారు. ప్రజలు చేపల వంటకాలను రుచి చూసి వారిని ప్రోత్సహించాలని ఆమె కోరారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌లు ఫిష్ ఫుడ్ స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాదగిరి, ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలుగు వెంకన్న, జిల్లా టిఎన్‌జీవోస్ కార్యదర్శి దున్నా శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పందెనపల్లిలో రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనం

కట్టంగూర్, జూన్ 8 ప్రభాతవార్త



మండలంలోని పందనపల్లి గ్రామంలో గురువారం రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంభం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా గోదల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుంభం తిరుమల్‌రెడ్డి, కార్యదర్శిగా కుంభం అనిల్‌రెడ్డి, కోశాధికారిగా కుంభం వెంకట్‌రెడ్డి, సభ్యులుగా కొండి దిలీప్‌రెడ్డి, సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, బిల్ల కృష్ణారెడ్డి, సాయికృష్ణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో కుంభం శ్యామ్ సుందర్ రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చిన వీరారెడ్డి పాల్గొన్నారు.

# ముగియనున్న ధాన్యం కొనుగోళ్లు

## జిల్లా పౌరసరఫరాల అధికారుల

డిండి, జూన్ 8 ప్రభాతవార్త

దేవరకొండ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారులు వెల్లడించారు. ఈమేరకు వారు వివరాలను వెల్లడిస్తూ దేవరకొండ, పెద్ద అడిశర్లపల్లి, చింతపల్లి, చందంపేట, నెరడుగొమ్ము, కొండమల్లెపల్లి మండలాల్లో పూర్తిగా ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేయడం జరిగిందని, డిండి మండలంలోని టీగౌరారంలో ఇంకా ధాన్యం ఉన్నందున కొనుగోళ్లు కొనసాగుతున్నవని, అవి కూడా శుక్రవారం వరకు ముగియనున్నాయన్నారు. ఇప్పటికి జిల్లాలో 6.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు నల్లగొండ జిల్లా పౌం సరఫరాల అధికారి వెంక టేశ్వర్లు,



పౌరసరఫరాల కార్పొ రేషన్ జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, దేవరకొండ పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ సిబ్బంది ఆయుబ్, వెంకటేశ్వరరెడ్డి, మహేష్ ఉన్నారు.

# ఘనంగా ఊరూర చెరువుల పండుగ..పలు చోట్ల కోలాటాలు, బోనాలు





*మిర్యాలగూడ రూరల్, జూన్ 8 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) అధ్వర్యంలో ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని బోనాల ర్యాలీని ప్రారంభించారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కోలాలు, నృత్యాలు చేశారు. అనంతరం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతి తలపై బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ చెన్నయ్య, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిటిసి సుజాత, సర్పంచ్ వెంకట్రాంనాయక్, బిఆర్ ఎస్ నాయకులు బాలు, గోవింద్, సత్య నారాయణ, పంచాయతీ కార్యదర్శి గజ్జెల అనిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిర్యాల గూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చందర్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ఘనంగా ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ఘనంగా చెరువుల పండుగను నిర్వహించారు.

# సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

*మఠంపల్లి జూన్ 8 ప్రభాతవార్త*



కెసిఆర్ ప్రభుత్వం సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుర్రంబోడుతండాలో ఎంపిపి ముడావత్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన చెరువులు, సాగునీటి దినోత్సవం, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లి చూసినా వేసవికాలంలో చెరువులు నిండుకుండలా ఉన్నాయంటే కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను పూడికతీయించి చెరువులలో నీరు నిల్వ ఉండేలా ఎంతో అద్భుతమైన పథకాన్ని రూపొందించారని, సిఎం దూరదృష్టితోప్రాజెక్ట్‌ల రీడిజైన్‌తో సాగునీటిరంగంలో తెలంగాణ ఎంతో ఉన్నతస్థాయికి చేరిందన్నారు. అత్యధిక శాతం ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించి ప్రాజెక్ట్‌లను శరవేగంగా నిర్మాణం చేశారన్నారు. ఇరిగేషన్ రంగంలో తెలంగాణ రాక ముందు ఈ ప్రాంతం సాగునీరు లేక,కరెంటు లేక వ్యవసాయం చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు. బతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వలసపోయిన రోజులు ఉన్నాయన్నారు. కెసిఆర్ అధికారం లోకి వచ్చిన తర్వాత సాగునీటికి, వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయంను పండుగలా చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి జగన్‌నాయక్, మాజీ ఎంపిపి కొండానాయక్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా చెరువుల పండగ

*నాగారం 08 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం చెరువుల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలు బోనాలతో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా కట్ట మైసమ్మ వద్దకు వెళ్లి తల్లికి బోనాలు సమర్పించి బతుకమ్మలు చెరువులో వదిలారు. అనంతరం మైసమ్మ తల్లికి యాటపోతును సమర్పించి కట్ట మైసమ్మ వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, పిఆర్ డిఈ కొండయ్య, ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య, ఎంపిడిఓ శోభరాణి, సూపరిండెంట్ ముత్తయ్య, సర్పంచ్‌లు నరసింహ రెడ్డి, వేల్పుల సాలయ్య, మల్యాల ఈశ్వరమ్మ, కుంటపల్లి సుధాకర్, షేక్ నాగుల్ మీరా, నరసింహారావు, పుష్పమాల, సత్తిరెడ్డి, పేరాల సరిత యాదగిరి, ప్రేమలత వెంకటరెడ్డి, శోభ లింగమల్లు, స్వప్న, కరుణాకర్, గణేష్, స్వరూప ప్రశాంత్, ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

*డిండి, జూన్ 8 ప్రభాతవార్త*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని ఎంతో వైభవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలతో బతుకమ్మలు,బోనాలు ఊరేగింపులు, చెరువు కట్టల వద్ద అమ్మవారికి యాటలు కోసి భోనాలను సమర్పించి భోజనాలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చెరువు కట్టల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిండి మత్స్య సహకార సంఘం చైర్మన్ మేకల కాశన్న, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్నలు మాట్లాడుతూ మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణతో చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరు సమృద్ధిగా అందుతుందన్నారు. భారతదేశంలో కొన్నిచోట్ల భూగర్భ జలాలు అడుగంటుకపోతున్నప్పటికీ తెలంగాణలో మాత్రం చెరువులు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో చేప, రొయ్య పిల్లల పెంపకాన్ని చేపట్టి, వాటిపై హక్కులను మత్స్యకారులకే కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఋషిపాక వెంకటయ్య, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఎంఏ కలీం, బలుముల తిరుపతయ్య, పోలం ఈశ్వరయ్య, పోలం తిరుపతయ్య, వీఆర్ఏ శ్రీను, వార్డ్ మెంబర్లు నిరంజన్, బాలయ్య, తాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ శ్యాంనాయక్, శాంతిగూడెం సర్పంచి ఇందిరా భాస్కర్‌రెడ్డి, డిండి ఎస్ఐ దేరంగుల సైదులు, పంచాయతీ కార్యదర్శి శరత్చంద్ర, గాయాల రాఘవేందర్, గాజుల రాములు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలి : జడ్పీటిసి

*కట్టంగూర్, జూన్ 8 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని గుర్తు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీనివాస్, సిఆర్‌పిలు అంబర్ల సత్యనారాయణ, పోలగోని రవికుమార్, లింగయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కొప్పు గోవర్ధన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ధ్వంసమైన ఇండ్లు

*డిండి, జూన్ 8 ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం బీభత్సమైన వడగాలి వర్షానికి ఇండ్లు ధ్వంసమయ్యాయి. దీనికి సంబంధించి ఆస్తినష్టం అంచనా కొరకు మండల తహశీల్దార్ గుండ్లపల్లి, శ్యానాయక్ గిర్దావర్ పంచనామ నిర్వహించారు. ఈవిచారణలో సుమారుగా 37 ఇండ్లు ధ్వంసమైనాయని, ఇందులో 7ఇండ్లు పూర్తిగా ధ్వంసం కాగా, 30 ఇండ్లు పాక్షికంగా ధ్వంసమైనట్లు తెలిపారు.దీనికి సంబంధించి నష్ట పరిహారం కొరకు జిల్లా కలెక్టర్‌కు నివేదికను పంపించనున్నట్లు వెల్లడించారు. పరిశీలించిన వారిలో గ్రామసర్పంచి పేద రాధా వెంకటయ్య,టీఆర్ఎస్‌పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఎర్ర నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రామగ్రామాన చెరువుల పండుగలు

*రాజాపేట ప్రభాతవార్త:*



మండలంలో అన్ని గ్రామాలలో గురువారం చెరువుల పండుగ ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, మహిళలు, ప్రజలు, నాయకులు, ప్రతినిధులు అధికంగా పాల్గొన్నారు. బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొదిల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నష్టపోయిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పైళ్ళ, డీసీసీ కుంభం





**వలిగొండ, ప్రభాతవార్త :** మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో ఈదురు గాలులకు నష్టపోయిన బాధిత కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పరామర్శించిన పూర్తిగా ధ్వంసం అయిన మూడు ఇండ్లకు తన వంతు సహాయంగా ఒక్కరూ ఒక్కరికి రూ.50వేలు, పాక్షికంగా ధ్వంసం అయిన మూడు ఇండ్లకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కనివిని ఎరుగని రీతిలో నా చిన్ననాటి నుండి కూడా ఇంత భయంకరమైన గాలి వీచలేదని, ఈ ఘటన





దురదుష్టకరమని అన్నారు. ప్రభుత్వం తరుపున సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. అదే గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి, రేపాక ప్రదీప్‌రెడ్డిలు వారి వంతు సహాయంగా బాధిత కుటుంబాలకు రూ.25వేలు చొప్పున అందించారని అన్నారు. ప్రభుత్వం తరుపున సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆయన వెంట తహసిల్దార్ గణేష్‌నాయక్, ఎంపీడీవో మేకల గీతారెడ్డి, స్థానిక సర్పంచ్ రేపాక అరుంధతిరెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేశంయాదవ్, దేశబోయిన సూర్యనారాయణ, మాద శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బుధవారం ఈదురు గాలులకు నష్టపోయిన బాధిత కుటుంబాలను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి పరామర్శించి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇంత పెద్ద ఎత్తున ఈదురుగాలుల రావడం ఎప్పుడు చూడలేదని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున నష్టం జరగడం 100 సంవత్సరాల నాటి వృక్షాలు కూలడం, భయంకర వాతావరణం నెలకొనడం దురదృష్టకరమేనని, పూర్తిగా ఇండ్లు ధ్వంసం అయిన ఇరువురికి ఒక్కక్కరికి రూ.50వేలు, పాక్షికంగా ధ్వంసం అయిన వారికి రూ.25వేలు చొప్పున మొత్తం తన వంతు సహాయంగా రూ.2లక్షలు అందించారు. ఆయన వెంట మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, వలిగొండ సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, గరిసే రవి, బత్తిని సహాదేవ్, కాసుల వెంకన్న, పలుసం సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా ఊరూరా చెరువుల పండుగ

### పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ సునీతామహేందర్‌రెడ్డి



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం సందర్భంగా యాదగిరిగుట్ట మండలం మల్లపురం గ్రామంలో కట్టమైసమ్మ దేవాలయం వద్దకు భారీగా గ్రామ ప్రజలు తరలి వచ్చారు. డప్పులు డోలు చపులాతో బోనాలు ఎత్తుకుని మహిళలు, రైతులు భారీగా తరలివచ్చారు. చెరువుదగ్గర ఘట్టు మైసమ్మ ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ కారే వెంకటయ్య, ఉపసర్పంచ్ పల్లెపటి మాధవులు, వార్డు మెంబర్లు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఊరూరా చెరువుల పండుగ



**నాడు ఎండిన చెరువులు..నేడు నిండు కుండల్లా చెరువులు..**

**నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**



**కట్టంగూర్, జూన్ 8 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఊరూరా చెరువుల పండుగ అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురుమర్తిలో జరిగిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా గ్రామంలో పెద్దఎత్తున మహిళలు బతుకమ్మలు, బోనాలతో, సాంప్రదాయక నృత్యాలు, ఆటాపాటలు, డప్పుచప్పుళ్లతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కురుమర్తి పెద్దచెరువు వద్ద స్థానిక సర్పంచి గుర్రం సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్ది వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తోందని, పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు వివరించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తోందన్నారు. 'నాడు ఎండిపోయిన చెరువులు.. నేడు నిండు కుండల్లా చెరువులు ఉన్నాయని, నాటి పాలకుల నిర్లక్ష్యంతో గొలుసుకట్టు వ్యవస్థ చిన్నాభిన్నం కాగా నేడు సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునరుజ్జీవం పొందాయని కొనియారు. అందుకే మన మిషన్



కాకతీయ దేశానికే ఆదర్శంగా నిలిచి అమృత్ సరోవర్‌గా దేశ వ్యాప్తంగా అమలవుతోందని ఎమ్మెల్యే చిరుమర్తి వెల్లడించారు. భారతదేశంలో కొన్నిచోట్ల భూగర్భ జలాలు అడుగంటుకపోతున్నప్పటికీ తెలంగాణలో మాత్రం చెరువులు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో చేప, రొయ్య పిల్లల పెంపకాన్ని చేపట్టి, వాటిపై హక్కులను మత్స్యకారులకే కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కాళిందిని, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చెర్మన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పోగుల నర్సింహ, కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, కట్టంగూర్ ఎస్ఐ డి.రాజు, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, మండల వ్యవసా యాధికారి సంకోజు శ్రీనివాస్, ఎపియం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, కురు మర్తి సర్పంచి గుర్రం సైదులు, ఎంపిటిసి బీరెల్లి రాజ్యలక్ష్మి ప్రసాద్, పొడిచేటి సైదులు, చల్లా శ్రీనివాస్, చల్లా తులశయ్య, చొప్పరి సైదులు, ఇంద్రకంటి వీరేశం, విజయ్‌కుమార్, వంగూరిరాములు, బైరవోని ఉపేందర్, పెద్దఎత్తున మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భౌతికవాద సిద్ధాంతాలకు జర్నలిస్టులు దగ్గరగా ఉండాలి

## సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** భావ వ్యాప్తి, భౌతిక వ్యాప్తికి పరస్పర వ్యతిరేక వైషమ్యాలు ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమాజానికి ఉపయోగపడే మునుపటి జర్నలిజానికి ప్రస్తుత జర్నలిస్టులు శ్రీకారం చుట్టాలని సీనియర్ జర్నలిస్టు సామా మల్లారెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలో కామ్రేడ్ కొలుపుల మల్లేశం స్మారకార్థం జర్నలిస్టులకు అవార్డులను పంపినీ కార్యక్రమం నిర్వహించారు. అంతకు మందు జర్నలిజం, సమాజం, బాధ్యత అనే అంశంపై సెమినార్ కొలుపుల విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మల్లారెడ్డి హజరై, మాట్లాడుతూ.. సమాజ హితం కోరే జర్నలిస్టులకు ప్రస్తుతం రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తపరిచారు. వారి సౌకర్యార్థం ప్రత్యేక రక్షణ చట్టం తేవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా అవసరాలను గుర్తు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని అన్నారు. ప్రజారంజక పాలనను అందించే దిశగా పాలకులు ఉండాలని కోరుకునే వారు జర్నలిస్టులు అని గుర్తు చేశారు. వారి కనీస అవసరాలు తేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. సిపిఎం రాఊష కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ.. ప్రంపచీకరణతో విషయ సంస్కృతి జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. కార్పోరేట్ వ్యవస్థలో విలువలు లేవని, పూర్తిగా లాభార్జననే ధ్యేయంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న పత్రికలు నేడు కొమ్ముకొసే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు అవినీతి అక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజాలను మాత్రమే రాయాలని కోరారు. పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి తను చేసిన పోరాటాలకు నాటి పత్రికలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకువెళ్లాయన్నారు. దీంతోటే నాడు సమస్యలు పరిష్కారమయ్యాయి అన్నారు. ప్రస్తుతం పెయిడ్ ఆర్టికల్ అనే వ్యవస్థ వచ్చిందని బాధాకరమన్నారు. ఎలక్షన్‌లో యాజమానులు తమ పత్రికలను కాపాడుకోవడం కోసం జర్నలిజాన్ని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు ఎండి ఖాజా, గోవర్ధన చారి, ఎంబా నరసింహులు, మడికొండ మల్లేశం, మరాఠీ రవి, పత్తిపాటి ఆనంద్, పాశం నవీన్, గడిసందుల నాగరాజు, కూరెళ్ల మల్లేశం, గుండేటి హరిబాబు, భువనగిరి మల్లేవం, ముత్యాల జలంధర్ శ్రీనివాస్, కొడారీ వెంకటేష్, కొలుపుల మల్లేశం, స్మారక జర్నలిస్టు ఉత్తమ అవార్డులను అందజేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుర్రాల శివ, కొలుపుల నిఖిలేశ్వర్, కొలుపుల రమేష్, ఆరే విజయ్‌కుమార్, అజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# గాలి వాన బీభత్సం జనజీవనం భయబ్రాంతులు



**వలిగొండ, ప్రభాతవార్త :** వలిగొండ పట్టణం పరిసర ప్రాంతాలలో ఆకస్మికంగా గురువారం సాయంత్రం 4 గంటలకు కురిసిన వర్షం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో జనజీవనం ఒక్కసారిగా భయబ్రాంతులకు గురయ్యారు. గాలులకు పట్టణంలోని మల్లెపల్లిలో పల్లెర్ల మమత మల్లయ్య ఇంటిపైకప్పు రేకులు ఎరిగిపడగా కుటుంబసభ్యులు రోడ్డున పడ్డారు. కొక్కల భిక్షపతికి ఎందిన కోళ్ళఫారం పూర్తిగా నేలమట్టం అయ్యింది. వెల్వర్తి రోడ్డులో భారీ వృక్షాలు కూలీ రోడ్డుకు అడ్డంగా పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బైక్‌పై వెళ్తున్న వారు వర్షానికి చెట్టు కింద ఉండగా చెట్టు విరిగి వారిపై పడి స్వల్పగాయాలు అయ్యాయి. బైక్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ మల్లెపల్లిలో విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి కరెంటు లేకపోవడంతో మండలం అంతా అంధకారంలో మునిగిపోయింది. ముఖ్యంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం తమ అదృష్టమని దేవుడిని ప్రార్ధించుకున్నారు. పట్టణంలో ఉండాడి యాదమ్మ ఇంటి రేకులు గాలికి ఎగిరిపోయాయి. ఆమెకు దిక్కు ధీము లేదు. శీల పరమేశ్వరి (బొడ్రాయి) వద్ద ఉన్న యాపచెట్టు విరిగి విద్యుత్ స్థంభంపై పడగా విద్యుత్ వైర్లు తెగిపడి అంతరాయం ఏర్పడింది. లోతుకుంట గ్రామంలో సుమారు 5 విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. పెద్ద పెద్ద చెట్టు కూలీ రోడ్డుకు అడ్డం పడడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. అదే విధంగా మండలంలోని టేకులసోమారం గ్రామంలో గొల్నెపల్లికి వెళ్ళే దారిలో ఆ స్థంబాలు నెలకొరగగా రాకపోకలు బంద్ అయ్యాయి. మండలం మొత్తం అతలాకుతలం అయ్యి ప్రజలు బేంబేలెత్తారు.

# యాదాద్రి జిల్లాలో ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

## చెరువు పండుగకు బోనమెత్తిన కలెక్టర్



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా ఆనందోత్సవాల మధ్య జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు జరిగిన ఊరూర చెరువు పండుగను ప్రజలు గ్రామాలలో కట్ట మైసమ్మ మారెమ్మ, పోలేరమ్మ ముత్యాలమ్మ తదితర గ్రామదేవతలకు బోనం ఎత్తి నైవేద్యాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. భువనగిరి మండలం వాడాయిగూడెం గ్రామ చెరువు వద్ద జరిగిన గ్రామంలో జరుపుకున్నారు. భువనగిరి మండలం వాడాయిగూడెం గ్రామ చెరువు వద్ద జరిగిన కార్యక్రమంలో కట్ట మైసమ్మ తల్లికి జిల్లా కలెక్టర్ సమేలా సత్పతి బోనమెత్తి గ్రామస్తులతో కలిసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ఆటలతో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడినంక జరిగిన అభివృద్ధిని వివరించారు. ఒకప్పుడు భూగర్భ జలాలు ఇంకిపోయి చెరువులు ఎండిపోయి తాగునీరుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ ప్రాంతం నేడు భూగర్భ జలాలతో చెరువులు నుండి పంటలు పండుతున్నాయని ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలతో తెలంగాణ కళకళలాడుతుందని పేర్కొన్నారు. జలకలతో చెరువులు తోనికిస లాడుతున్నాయని అన్నారు. చేపల ఉత్పత్తి పెంచడానికి ప్రతి చెరువులో లక్షల చేప పిల్లలను పోసి ఉత్పత్తిని పెంచామని తద్వారా చెరువులపై ఆధారపడ్డ మత్స్యకారులు ముదిరాజ్ సంఘాలు సొసైటీ సభ్యులకు ఎంతో ఉపాధి పెరిగిందని వారు మరింత అభివృద్ధికి రావాలని, కావాల్సిన వాహనాలను సమకూర్చి సబ్సిడీల పైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం అందజేసిందని కలెక్టర్ వివరించారు. వలిగొండ మండలం వర్కుటుట్టుపల్లి గ్రామంలో జరిఇన ఊరూరా చెరువు పండుగ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామదేవతలకు బోనం ఎత్తి బతుకమ్మలతో పండుగ వాతావరణంలో చెరువుకట్ట వద్ద కట్టమైసమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భువనగిరి మండలం అనంతరం గ్రామంలో సర్పంచ్ చిందం మల్లికార్జున్ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మలను పేర్చి బోనాలను ఎత్తుకుని బతుకమ్మ పాటలు ఆడుతూ చెరువు కట్ట వద్దకు వెళ్ళి బతుకమ్మలను చెరువులు నిమజ్జనం చేసి మైసమ్మ తల్లికి బోనము సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. నీటి జలతో నిండుగా ఉన్న చెరువుకు హారతులు ఇచ్చి పూలు సమర్పించి గంగమ్మ తల్లిని పూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామల వెంకటేష్, శంకరయ్య, సోమయ్య, కృష్ణవేణి, సుజాత, లలిత, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ హ్యాట్రిక్ ఖాయం



**తిరుమలగిరి 08 ప్రభాతవార్త :** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని పట్టణ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు కష్టపడి పనిచేసే కిషోర్‌పై కొన్ని శక్తులు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. దళితుడుగా ఆ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకవచ్చి అమలు చేస్తున్న ఘనత కిషోర్‌కుమార్‌కే దక్కుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో 60 యేండ్లలో లేని అభివృద్ధి తొమ్మిదేళ్ల పాలనలో చేశాడని అను నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నాడని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు విజయం సాధించి మూడోసారి ప్రజలకు అందుబాటులో ఉండే కిషోర్ లాంటి అభ్యర్థినే ప్రజలు ఎన్నుకుంటారని ఆయన చెప్పారు. రాజకీయ నిరుద్యోగుల తాటాకు చప్పుళ్లకు బిఆర్ఎస్ కార్యకర్తలు భయపడరని ఎమ్మెల్యే కిషోర్‌కు అండగా ఉంటామన్నారు. అభివృద్ధి వ్యతిరేకులకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ది చెప్పుతారని ఆయన హెచ్చరించారు.

# పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

చందంపేట,8జూన్,(ప్రభాతవార్త):

బిఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబి తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి ఆయన పార్టీ కండువా కప్పి, తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన

ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో 100రూపాయలు చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది,మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 2లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు,పట్టణాల రూపురేఖలు



మారిపోయాయని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఒంటరి మహిళ, తదితర పథకాలు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టారని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్దతతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోసుల అనంతగిరి, రమావత్ దాస్రు బొడ్డుపల్లి కృష్ణ,తులిసిరామ్, శ్రీనునాయక్,తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ, సంప్రదాయాలకు జాతరలు నిదర్శనం

మోతె, జూన్ 8, (ప్రభాతవార్త):

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు నిదర్శనం అని కోదాడ, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రావిపహాడ్ గ్రామంలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 కు ముందు రాష్ట్రంలో జరిగే జాతరలను పట్టించుకున్న నాథుడే లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతరలకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించింది అన్నారు. మతాలకు అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడం అనేది తెలంగాణలో మినహా మరెక్కడా లేదన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కోటేష్,



పద్మకృష్ణ, ఎంపీటీసీ సండ్ర పద్మ, మధు, మండల యూత్ అధ్యక్షులు పాషా, సింగల్ విండో డైరెక్టర్ లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు యలమంచి, మధుసుదనరెడ్డి, సోమగాని సోమేష్‌గౌడ్, దేవయ్య, సురేందర్‌రెడ్డి, పద్మారావు, ప్రబంజన్, వేణు, మధు, నరేష్, వెంకన్న, రాము, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు యాదవ కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

ప్రభాతవార్త - నల్లగొండ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన లక్ష్యంగా ఈ నెల 11న వలిగొండలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని స్థానిక పిఆర్‌టియు భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మాదిగ విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ పిలుపునిచ్చారు. మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి యాతాకుల రాజన్న మాదిగలు పేర్కొన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం ముందు మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై గత 29 ఏళ్లుగా సుదీర్ఘంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమంలో మాదిగ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని, జాతి భవిష్యత్ కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాధ్యతలను చేపట్టి ఉద్యమంలో ముందుకు రావాలన్నారు. వర్గీకరణ సాధించే కీలకమైన ఈ సమయంలో జూలై నెలలో హైదరాబాద్‌లో అతిపెద్ద బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, ఆ సభ విజయవంతానికై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా సమావేశాలు జరుగుతున్నాయని, అందులో భాగంగా ఈ నెల 11న ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల



కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో సంఘ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల భాద్యులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ తిరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అంకురి నాగరాజు, తరి సరస్వతి, ఇరిగి నరేష్ మాదిగ, ఈలిజాల శశిధర్ మాదిగ, తరి ఏడుకొండలు, కత్తుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెరువుల పండుగ

బీబీనగర్, జూన్ 8 (ప్రభాతవార్త

కతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిచడం జరుగుతుందని, మండల వ్యాప్తంగా గురువారం చెరువుల పండుగను భాజా భజంత్రీలు, బతుకమ్మ బోనాలతో పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ఊరేగింపుగా వెళ్లి కట్ట మైసమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. అనంతరం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. భోజనాలను ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి



ప్రణీత పింగల్‌రెడ్డి, రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిద్ధోనిగూడెంలో బోనాల పండుగ

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 8 (ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మమ్మదాబాద్ గ్రామ పరిధిలోని సిద్ధోనిగూడెంలో గురువారం ముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను సమర్పించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బోనమెత్తుకున్నారు. వేడుకల్లో సర్పంచ మల్లేపల్లి సునిత, వీరమల్ల వెంకటేశం, తదితరులున్నారు. అదేవిధంగా బోనాల మహోత్సవ వేడుకల్లో ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిదులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# దరఖాస్తు చేసుకున్న రోజే జారీ చేయాలి

బీబీనగర్, జూన్ 8 (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెనుకబడిన వర్గాల, కుల, చేతి వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయం కోసం లబ్ధిదారులు ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న రోజే జారీ చేయాలని జిల్లా యువజన సంఘాల నాయకుడు గాండ్ల రవి డిమాండ్ చేశారు. జూన్ 20వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని, ధృవ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న నాడే జారీ చేయాలని ఆయన కోరారు.

# బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

బీబీనగర్, జూన్ 8 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాయపాడు తండా, వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో బుధవారం సాయంత్రం గాలి దుమారం బీభత్సవానికి ధ్వంసమైన ఇండ్లను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. బాదితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పూర్తిగా ధ్వంసమైన రేకులు, కొట్టుకుపోయిన ఇండ్లకి రూ.50 వేలను, పాక్షికంగా ధ్వంసమైన ఇండ్లకు రూ.25 వేలను తన సొంత డబ్బులను అందజేస్తామని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాన్ని సైతం త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రతి గ్రామాన్ని భివృద్ధి పరుస్తా ఎమ్మెల్యే

బీబీనగర్, జూన్ 8 (ప్రభాతవార్త

బీబీనగర్ మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వాడ వాడలో పర్యటిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు.

# సమిష్టితో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలి

నేరేడుచర్లటౌన్ జూన్ 8 ప్రభాతవార్త

ఆచార్య జయశంకర్ బడిబాట కార్య క్రమంలో భాగంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పనిచేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్లలో కొనసాగుతున్న బడిబాట కార్య క్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు- మనబడి, మన బస్తీ మనబడి కార్య క్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిసు _ందన్నారు. ఉచితంగా కార్పోరేట్ విద్యను అందించడంతోపాటువిద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులతోపాటు మధ్యాహ్నాభోజనం అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కర్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు



ఎల్.శ్రీనివాస్, బట్టు మధు, కట్టా మాదవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

# కవి రామన్న కళ్యాణ కానుక అందజేత

చందంపేట,8జూన్,(ప్రభాతవార్త:



చందంపేట మండలం బొల్లారం గ్రామపంచాయితీలోని కవి రామన్నకళ్యాణ కానుక మీసేవ రమేష్ నాయక్ బాలు-ఇమ్మి వారి కుమార్తె సంపూర్ణ వివాహానికి కవి రామన్న కళ్యాణ కానుక 2016 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మన బ్రాహ్మణ బొల్లారం సర్పంచ్ మగట్ లాల్ పార్వతి, లాల్‌సింగ్, నరసింహ, లక్ష్మణ్ నాయక్, బ్రహ్మనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చెరువుల పండుగ ఉత్సవములు

మేళ్ళచెరువు జూన్ 8 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్య క్రమాలలో భాగంగా గురువారం మేళ్ళచెరువు మండలంలో చెరువుల పండుగల ఉత్సవములు, గంగాహారతులు, బోనాల సమర్పణ, బతుకమ్మ ఊరేగింపులు, ప్రదక్షణలు, నిమజ్జనములుతోపాటు పలు సాంస్కృతిక కార్య క్రమాలు అ త్యంత వైభవంగా జరిగాయి. మండలకేంద్రమైన మేళ్లచెరువులో హేమ్లతండ, రాధాపురంలలో, కందిబండలో, రామాపురంలలో గల చెరువుల వద్ద ఉత్సవ కార్య క్రమాలు, వేలాది మంది గ్రామ ప్రజలకు ఉచిత భోజన ఏర్పాట్లు కన్నులపండువగా జరిగాయి. అన్ని గ్రామాలలో బతుకమ్మలు, బోనాలు, పురవీధుల్లో ఊరేగింపుతో చెరువుల వద్దకు చేరుకొని ఉత్సాహభరితంగా దశాబ్ది ఉత్సవములు,చెరువుల పండుగలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఎస్ఐ సురేష్‌యాదవ్, వ్యవసాయాధికారి పెద్ది శ్రీని వాసగౌడ్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు,




జడ్పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరె డ్డి, జిల్లా పరిషత్‌కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, రామాపురం సర్పంచ్ మైలా మల్లికార్జున్‌రావు, హేమ్లతండా, రా ధాపురం సర్పంచ్ భూక్య భిక్షునాయక్, కందిబండ సర్పంచ్ సంద్రపంగ అబ్రహాం, గ్రామపంచాయితీల కార్యదర్శు లు ఇర్ల నారాయణరెడ్డి, షేక్ రషీద్, కనిశెట్టి నాగేంద్రబాబు, ప్రజాప్రతినిధులు ముడెం రామలింగారెడ్డి, బుస్సా లక్ష్మి శ్రీనివాసరావు, కాకునూరి శంభిరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, బోగాలబాల వెంకటరెడ్డి, భారీ సంఖ్యలో గ్రామప్రజ లు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

చండూరు,8జూన్,(ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో చండూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి విచ్చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు అందరూ సమాయత్తం కావాలని అన్నారు.మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, కల్లెట్ల మారయ్య సాగర్, వంగూరి యాదయ్య, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ బుర్కల భిక్షం,గుండు వెంకట్‌గౌడ్,సయ్యద్ జావిద్, మల్తుర్కర్ దేవా, బొమ్మకంటి శేఖర్, పాలకూరి నాగరాజు,మహ్మద్ రహీంబాబా, చొప్పరి లింగయ్య, కర్నాటి శ్రీనివాస్, సాదక్, అక్బర్,మహ్మద్ రఫీ, రాపోలు వెంకటేశంచ సంగెపు సురేష్,చొప్పరి రాజు, ఆవుల అశోక్, సోము లింగస్వామి, బుష్పాక శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, బెల్లంకొండ శేఖర్, ఉంగరాల ధనరాజ్,మహ్మద్ ఖలీల్, సమీర్,తదితరులు పాల్గొనన్నారు.

# పూర్వ విద్యార్థుల సహకారంతో ఆర్థికసాయం అందజేత

ఆలేరు, జూన్ 8, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో మంతపురి గ్రామానికి చెందిన దంతూరి వెంకటేష్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని అతని బాల్య మిత్రులు, స్నేహితులు 2001/2 బ్యాచ్ పదవ తరగతి ఆలేరు హై స్కూల్ పూర్వ విద్యార్థులు కుంటుంబాన్ని గురువారం రోజున పరామర్శించి 19600రూ, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురూరం వెంకటేష్‌ను కలుసుకొని సానుభూమి తెలిపారు. ఈ సందర్భంగా దంతూరి వెంకటేష్ తన బాల్య మిత్రులకు తనకు ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

చిట్యాల రూరల్, జూన్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చిట్యాల మండల వ్యాప్తంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనిపాకల, వట్టిమర్తి, ఎలికట్టె గ్రామాల్లో ప్రజలు బతుకమ్మలు, బోనాలతో, గంగపుత్రులు వలలతో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం చెరువు కట్టపై సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునర్నిర్మాణం చేసుకున్నామన్నారు. చేపలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేసి మత్స్యకారులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు మేడి లింగమ్మ నర్సింహ, బుర్రి రవీందర్‌రెడ్డి, ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపిటిసి సభ్యులు గొలనుకొండ దశరథ, మాజీ సింగిల్‌విండో చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉప్పునూతల నర్సింహ, రాములమ్మ, గోపాల్, మాధవరెడ్డి, లక్ష్మమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుని ఎన్నిక

ఆత్మకూర్‌ఎస్, జూన్ 8, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నసీంపేట గ్రామంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులు ఎన్నికను బుధవారం నిర్వహించారు. అధ్యక్షునిగా తంగెళ్ల రామిరెడ్డి, ఉపాధ్యక్షులు బొడ్డు నాగయ్య, సెక్రెటరీ అర్వపల్లి సతీష్, జాయింట్ సెక్రెటరీ దాసరి మల్సూర్, ట్రెజరర్ బండి గోపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బొడ్డు సైదులు, దాసరి వీరన్నలు నియమితులయ్యారు. అనంతరం అద్యక్షులు తంగెళ్ల రామిరెడ్డి మాట్లాడుతూ రైతుల భూమి సాగు చేయడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సకాలంలో పొలం నాట్లు వేసుకునేటట్లు దుక్కులు దున్నాలని ట్రాక్టర్స్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ యాజమాన్యం, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాలి దూమరానికి కూలిన ఇండ్లు 50 వేల ఆస్తినష్టం

పెన్‌పహాడ్, జూన్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో గురువారం వీచిన గాలి దూమారానికి గ్రామానికి చెందిన బొమ్మకంటి లిగయ్య పేర్ల నాగయ్య, పేర్ల శ్రీశైలం, బొమ్మకంటి క్రిష్ణయ్య, మీసాల ముత్తయ్య, నక్క మట్టపల్లికి చెందిన రేకులు పై కప్పులేసి పోయి నెల మట్టం అయిన అనంతరం కురిసిన అకాల వర్షానికి ఇంట్లో ఉన్న వంట సామాగ్రి దాన్యం బట్టలు తడిసి ముద్ద అయినవి ఇట్టి సమాచారం తెలుసుకున్న ఆర్ఐ స్వప్న సంఘటన స్థలానికి



వచ్చి పంచనం నిర్వహించి ఈ కుటుంబాల వారికి 50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు విలేకరులకు తెలిపారు. వారి వెంట గ్రామ సర్పంచ్ దనియాకుల కోటమ్మ, సత్యనారాయణ ఉన్నారు.

# నాభిశిలకు మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

**పెన్‌పహాడ్, జూన్ 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాచారం గ్రామ పంచాయితీ అవాస గ్రామమైన గుడిబండ తండాలో నూతనంగా ప్రతిష్టించిన నాభిశీల వద్దకు విచ్చేసిన మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేస్తున్నారని తెలుసుకున్న కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో ఆయనకు ఘణ స్వాగతం పలికారు పూజల అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో భక్తి భావాన్ని పెంపొందించుకొని నాబిశీలను ప్రతిష్టించుకోవడం గ్రామ ప్రజలకు శ్రేయస్సు కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు తూముల సురేష్‌రావు, జిల్లా నాయకులు కొప్పుల వేనారెడ్డి,



మాజీ ఎంపీటీసీ దుబల్ల నాయక్, రామునాయక్, మామిడి చంద్రంగౌడ్, ఆర్తి కేశవులు, పెద్దపోలు వెంకటేశ్వర్లు, బూక్యా శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# వేదమంత్రాలతో కోదండరామ ఆలయ నిర్మాణ శంకుస్థాపన

**నేరేడుచర్లటౌన్ జూన్ 8 ప్రభాతవార్త**

వేద పండితులచేత వేదమం త్రాలతో సంప్రదాయ సిద్దంగా నేరేడుచర్లలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలోసుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శ్రీకోదండ రామాలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామపురోహితుడు నెమ్మాని వెంకటరమణ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి వేద ప ండితుల బృందంచేత వాసు ్తపూజ, భూమిపూజ, హోమంను వేదమం త్రాలతో శాస్రోక్తంగా నిర్వహించారు. హుజూ ర్‌నగర్ శాసనసభ్ యలు శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ఆలయకమిటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ము న్సి పల్ వైస్‌చైర్‌పర్స న్ చల్లా శ్రీలతారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి పారేపల్లి శేఖర్‌రావు, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, పాలకీడు ఎంపిపి భూక్ య గోపాల్, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్ య, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, రాచకొండ మధు, రాచకొండ



నాగమాధవరావు, రావులపల్లి ప్రసాద్, భువనగిరి అంజయ్య, పులిజాల వెంకటరమణారావు, యడవెల్లి వెంకటరెడ్డి, బాలెన సైదులు, గోళ్ల సుధా కర్, జెట్టి వెంకన్న, బి.సుందరయ్య, చిత్తనూరి సత్యనారాయణ, ఉప ్పల కృపాకర్, సాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కొణతం చిన లచ్చిరెడ్డి, నోముల మల్లేశం, చింతకుంట్ల శ్రీనివాసరావు, పొనుగోటి జంగారావు, వై.లింగారెడ్డి, కొణతం చిన సీతారాంరెడ్డి, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, మాశెట్టి సైదయ్య, మానుకొండ మాధవరెడ్డి, తాటికొ ండ శ్రీనివాసరెడ్డి, గుండా సత్యనారాయణ, పాండునాయక్, గజ్జెల కోటేశ్వరరావు, గంట సైదులు, చిత్తలూరి పెద సైదులు, నాగులపాటి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి రంగంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచింది: చైర్మన్

**ఆలేరు, జూన్ 8, ప్రభాతవార్త:**

సాగునీటి రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటలో చెరువు వద్ద తెలంగాణ వారోత్సవాలు అంగరంగ వైభవంగా, పండగ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరంం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రైతులు రైతుబంధు రైతు బీమాతో సంక్షేమ పథకాలు అందించిన గణత కేసీఆర్‌దే అని తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకెల్తే ఇతర రాష్ట్రాలతో పోటీగా నిలుస్తునే ఉద్యమకారుల ఆశాలు సాధిస్తూనే ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణలో సాగునీటి రంగంలో గొప్ప చరిత్రను సాదించి చరిత్రను సాధించి చరిత్రను సృష్టించి కేసీఆర్‌కు రైతులంతా వెన్ను దన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పురపాలక కమిషనర్ చక్రపాణి, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, బేతి రాములు, గుత్తా శమంతకరెడ్డి, జూకంటి



శ్రీకాంత్, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంతప్, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్ కుళ్ల వెంకటేష్, యూత్ అద్యక్షులు పల్లె మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**

జిల్లాలో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వి జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌చాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 14న నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డితో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్భూగుప్తాతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. వైద్య ప్రగతిపై కరపత్రాలు పంపిణీ చేయాలని, ఆరోగ్య దినోత్సవం రోజున గర్భిణీలకు నియోజకవర్గస్థాయిలో 20 చొప్పున పౌష్టికాహార కిట్‌లను అందజేయాలని అలాగే కార్యక్రమానికి ముందు ర్యాలీలు నిర్వహించి సభా వేడుకలకు చేరుకోవాలని అన్నారు. ఆశా కార్యకర్తలకు చీరెలు పంపిణీ చేయాలని ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు ప్రశంసా పత్రాలు అందజేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఈ నెల 14న జిల్లాలో నిర్వహించే ఆరోగ్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. పుర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, విద్యార్థులు ఎక్కువగా భాగస్వాములు అయ్యే విధంగా పటిష్ట చర్యలు చేపట్టి అలాగే ఆరోగ్య శ్రీ ద్వారావివిధ రకాల వైద్య చికిత్సలు పొందిన వారితో వేదికపై మాట్లాడించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కొండల్‌రావు, డిసిహెచ్‌ఎస్ మాతృ నాయక్, డిప్యూటీ డి.యం.హెచ్.ఓ వేణుగోపాల్‌రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజకుమారి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చిరాం నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్‌లు వైద్య అధికారులు పాల్గొన్నారు.

# మేళ్ళచెరువులో 9న కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**మేళ్ళచెరువు జూన్ 8 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో 9వ తేది శు క్రవారం 110 మంది లబ్దిదారుల కళ్యాణలక్ష్మి చెక్కులను హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చేతులమీదుగా అందజేస్తామని గురువారం తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు తెలిపారు. అన్ని గ్రామాలలో గల లబ్దిదారులకు సక్రమంగా కళ్యాణలక్ష్మి చెక్కులు అందించేందుకు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు శ్రద్ధ తీసుకొని లబ్దిదారులందరికీ చెక్కులు అందే వి ధంగా చూడాలని తహసిల్దార్ కోరారు.

# ఊరూర ఊర చెరువుల పండుగ

**ఆత్మకూర్‌ఎస్, జూన్ 8, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండటం వలన ఘనంగా దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఊర చెరువుల పండగను భజంత్రాలతో డీజీఏలతో చప్పట్లతో బతుకమ్మలను బోనాలను ఆనందంగా ఆడుతూ పాడుతూ జరుపుకుంటున్నారని అన్నారు. గురువారం మండల పరిధిలోని నశింపేట గ్రామంలో ఊర చెరువు కట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మిషన్ కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి జరిగిందని నీటితో నిండుకుండల్లగా కలకల ల్లాడాయని దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నీటి జలాలు అబివృద్ధి చెందాయని వారన్నారు. అనంతరం ఊరుర పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్‌కుమార్, సెక్రటరీ సుల్తానా ఉపసర్పంచి గుండాల జ్యోతి నాగరాజు, పీల్ట్ అసిస్టెంట్ బొడ్డు లింగయ్య, మాజీ నాయకులు వత్సవాయి పురుషోత్తం, మహిళలు మత్స్యకారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**పెన్‌పహాడ్, జూన్ 8, ప్రభాతవార్త:**

మండల పరిదిలోని మహమ్మ దాపురం గ్రామానికి చెందిన కుంచం



ముత్తయ్య(34) చివ్వెంల మండలం నవ రత్న పార్ బయల్ట్ మిల్లులో గురువారం కూలి పనికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోడ కూలి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేన రావు కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తూముల సురేష్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన కుంచం శంకరయ్య కూడా తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. దీనితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పరామర్శించిన వారిలో మాజీ జెడ్‌పీటీసీ భూక్య మంగమ్మ, శ్రీను, రవీందర్‌నాయక్, సందీప్, రాతోడ్ ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పెన్‌పహాడ్, జూన్ 8, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఆవుల చెరువు కట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మిషన్ కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి జరిగిందని నీటితో నిండుకుండల్లగా కల కల ల్లాడాయని దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నీటి జలాలు అభివృద్ధి చెందాయని అన్నారు. అనంతరం పురోహిత ద్వారా పూజలు నిర్వహించి బతకమ్మలు చెరువులోకి విడిచిపెట్టారు. అనంతరంం ఊరుర పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, పొదిల నాగార్జున, పంచాయితీ కార్యదర్శి రాజేష్, మహిళలు మత్స్యకారులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# బోనాలు బతుకమ్మలతో ఘనంగా చెరువుల పండుగలు

నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా చెరువుల పండుగను గురువారం నార్కట్‌పల్లి మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మేడి పుష్పలతశంకర్ ల ఆధ్వర్యంలో గ్రామంలో ముదిరాజ్ సంఘ కుటుంబాలతో కలిసి బోనాలు బతుకమ్మలతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.అనంతరం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి చెరువులో బతుకమ్మలను సమర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో చెరువుల అభివద్ధికి చేపట్టిన కార్యక్రమాలను, వాటి వలన సస్యశ్యామలంగా మారిన గ్రామ చెరువుల గురించి వారు వివరించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈటెల వెంకటేశ్వర్లు, ఏనుగుల నరసింహ, నల్ల



నాగరాజు, ఏనుగుల లింగయ్య, ఇరిగేషన్ ఏఈ రమ, ఆర్ ఐ తరుణ్, పంచాయితీ కార్యదర్శి కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు , బతుకమ్మలతో మహిళల సంబరాలు

నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలలో భాగంగా గురువారం చెరువుల పండుగలను మండలమంతటా ఘనంగా నిర్వహించారు.వేడుకలలో భాగంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజి రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.గ్రామ మహిళలంతా బోనాలు , బతుకమ్మలతో భారీ ఊరేగింపు నిర్వహించి బోనాలను గ్రామ దేవతలకు సమర్పించి బతుకమ్మలను గ్రామ చెరువులకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో మన ఊరు మన చెరువు కార్యక్రమంలో భాగంగా చెరువుల పూడీకతీతలు చేపట్టి గ్రామాలలోని చెరువులు జలకళతో ఉట్టిపడే విధంగా తీర్చిదిద్దారని వారు



పేర్కొన్నారు.కార్యక్రమంలో కమ్మంపాటి వెంకటయ్య, కోటి, వంపు శివ, సతీష్, వెంకట్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శివాంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, నవగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు రెండు రోజులు ఉచిత మజ్జిగ పంపిణీ

గుర్రంపోడ్, జూన్ 8, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామంలో శివాంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభ మరియు నవగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నిన్న మరియు నేడు రెండు రోజులు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి సహకారంతో దేవాలయ ప్రాంగణంలో గ్రామ ప్రజలకు, భక్త మహాశయులకు, బంధువులకు ఉచిత మజ్జిగ అందజేయడం ఎంతో సంతోషకరం అని హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అయిరాజు జానయ్య, గ్రామ ఎంపిటిసి కలకొండ కళ్యాణ్, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు కలకొండ శ్రీకాంత్, బిఆర్ఎస్ మండల నాయకులు టంగుటూరి సాగర్, వార్డు మెంబర్ కొమ్ము శంకర్, భరత్ కుమార్, మాజీ వార్డు మెంబర్



కలకొండ అంజయ్య, యండి నిరంజన్, షేక్ గోర, దాసరి చిన్న లింగయ్య, కార్తీక్, సతీష్, కొటేష్, అంజి ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువు పండుగ వేడుకలు

త్రిపురారం,8జూన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకం పూడిక తీసిన చెరువులకు జలకళ సంతరించుకుంది.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామా పంచాయితీలలో గల చెరువులవద్ద మహిళలు కోలాటాలు,బతుకమ్మలతో పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బాబాసాయిపేట,పెద్ద దేవులపల్లి చెరువులవద్ద జరిగిన వేడుకలలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్,ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో చేపట్టిన మిషన్ కాకతీయ సత్ఫలితాలు ఇచ్చిందని, దాంతో సాగు పెరగడంతో పాటు భూగర్భ జలాల అభివృద్ధి జరిగిందన్నారు. మహిళలు ,కోలాటాలు,మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో పాటు బతుమ్మలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.నీటిపారుదలశాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ, సమన్వయ సహకారంతో నిర్వహించిన వేడుకలతో గ్రామాలలో సహపంక్తి భోజనాలతో పండుగ శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ,ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారరెడ్డి,ఎంపిడివో అలివేలు మంగమ్మ,ఎంపివో ధూపాటి భిక్షం రాజు, ఎంఆర్ఐ గుండడెబోయిన సైదులు యాదవ్,నీటిపారుదల శాఖ జెఈ నరేష్, బిఆర్ఎస్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్,



ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కలగాని శ్రవణ్,మద్దూరు శ్రీనివాస్,బాల్తి పద్మ శ్రీనివాస్, గజ్జల కోటిరెడ్డి,దాసరి అడవయ్య గుండ్లపల్లి సునీత వెంకట్‌రెడ్డి, సుశీల్ నాయక్, హనుమంత్‌నాయక్, ముడిమాళ్లకొండమ్మ, నామ రాజు, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి అనంతరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, పామోజు వెంకటాచారి, సైదులు,ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని..

## -వైయస్సార్ రాష్ట్ర నాయకులు ఎం.డి సిరాజ్

పెద్దఅడిశర్లపల్లి,జూన్08,ప్రభాతవార్త:



మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో కాన్వాసింగ్ చేపడుతున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వైయస్సార్ రాష్ట్ర నాయకులు ఎం.డి సిరాజ్ అన్నారు,గురువారం నాడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో విద్యార్థి భాగం రాష్ట్ర నాయకులు ఎం,డి సిరాజ్ మాట్లాడుతూ పిఏపల్లి మండలంలో కొంత మంది పాఠశాలల యాజమాన్యలు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామాలలో కాన్వాసింగ్ చేస్తున్నారని మండల విద్యాధికారికి తెలియజేసిన్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు,అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,రమేష్,జానీ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం శ్రీలక్ష్మీరెడ్డి ప్రథమ వర్థంతి

వేములపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

మరపురాని మహామనిషి గడ్డం శ్రీలక్ష్మీరెడ్డి అని మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి సతీమణి గడ్డం శ్రీలక్ష్మీరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గడ్డం రామలింగ మోహిందర్‌రెడ్డి, సిందూజారెడ్డి, సల్కునూరు పిఎసిఎస్ కార్యదర్శి వాకిటి నరేష్, నేటి సాక్షి దినపత్రిక సంపాదకులు వంగాల వెంకటేశ్ పాల్గొన్నారు.

# పాములపాడు ఆరోగ్య ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన

మాడ్గులపల్లి, జూన్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని మాడ్గులపల్లి ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్‌అలీ అన్నారు. మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి, ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, పంచాయితీరాజ్ ఎఈ రాచూరి నరేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా నాయకులు యాతం జానకిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, మామిడి సైదులు, చింతచర్ల జానయ్య, శేషగాని వెంకన్న, అల్గునురి ఈదయ్య, వేముల ఉపేందర్, పులి సతీష్, చింతచర్ల నరేష్, సతీష్, సకినాల సత్యనారాయణ, నంద్యాల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్రకు ఉత్తమ్ సంఘీభావం

చందంపేట,8జూన్,ప్రభాతవార్త:



సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ పాదయాత్ర 84వరోజు గురువారం రాత్రి నక్కలగండి ప్రాజెక్టునుండి బయలుదేరగా, పాతూర్ తండా స్టేజివద్ద నల్లగొండ పార్లమెంటు సభ్యులు, పిసిసి మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు.అనంతరం పాదయాత్రలో పాతూరుతండా వరకు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ వేడుకలు

చింతపల్లి,8జూన్,(ప్రభాతవార్త):
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చింతపల్లి మండలంలో ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి, కుర్మేడు, గొల్లపల్లి,వెంకటంపేట పలు గ్రామాలలో ఉత్సవాలలోభాగంగా బతుకమ్మలు, బోనాలు, గంగపుత్రుల ఊరేగింపు నిర్వహించి ,గ్రామాలలో ఊరేగింపుగా వెళ్లి చెరువుల వద్దకు చేరుకుని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. గ్రామ ప్రజలతో కలిసి అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. గొల్లపల్లి కుర్మేడు గ్రామాలలోని కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జెడ్పీటిసి ,మాతాశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవం,చెరువుల పండుగ ఎర్రటి ఎండలో నిండుకుండల్లా చెరువులు కరువును దూరం చేసిన కారణ జన్ముడు కెసిఆర్అని అన్నారు. కాకతీయుల చరిత్రను గుర్తు చేస్తూ మిషన్ కాకతీయ పేరుతో పూడుకుపోయిన 46 వేల చెరువులకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చిన ఆధునిక కాకతీయుడు కెసిఆర్ అని అన్నారు. చెరువులంటే కుల వృత్తులకు నెలవు,ఊరి చెరువు బాగుంటే ఊరు బాగుంటుందని ఆమె అన్నారు. అందుకే ఊరు చెరువులను బాగు చేసి కరువును దూరం చేసిన ఘనత కెసిఆర్‌ది అని గుర్తు చేశారు. ఇది తెలంగాణ



సాధించిన ఫలం,కరవు తాండవం చేసిన నేల నేడు చెరువు పండుగ చేసుకుంటుందని పేర్కొన్నారు. రైతు కన్నీళ్ల తుడవడం తప్ప నీళ్లతో తడవడం మర్చిపోయిన నేల ఇప్పుడు నిప్పులు కక్కే ఎండలో సైతం నిండుకుండలా వెలిగిపోతుందని అన్నారు. చెరువుగుండెల్లో నీటి ఊటలు మొలిపించిన ఘనుడు కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఏఈ ఈ హనుమాన్ ప్రసాద్, డిఈ సతీష్‌కుమార్, గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు కుర్మేడ్ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అండెకార్ అశోక్, ప్రజా ప్రతినిధులు,అధికారులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెర్వుల సంబురాలు

మాడ్గులపల్లి, జూన్ 8 ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన చెర్వు సంబురాలను మాడ్గులపల్లి మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చెర్వు సంబురాలను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మలతో కోలాటాలు భజన బృందాల ప్రదర్శనలతో డప్పుచప్పుళ్లతో గ్రామస్తులు, గ్రామపంచాయితీ కార్యాలయం నుంచి బయిలుదేరి గ్రామదేవతలకు పూజలు చేసి కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బతుకమ్మలను చెర్వుల్లో వదిలి గంగమ్మతల్లికి హారతి ఇచ్చారు. అనంతరం చెరువుకట్టల సమీపంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అంగరంగవైభవంగా నిర్వహించిన చెర్వుల సంబురాల ఏర్పాట్లను ఐబి డిఈఈ జనార్ధన్ గౌడ్, తహశీల్దార్ శివశంకర్, ఎంపిడిఓ దండ జితేందర్ తదితర అధికారులు పర్యవేక్షించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నరేష్, ఎఎస్ఐ జాఫర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవనం

దేవరకొండ,8జూన్,(ప్రభాతవార్త):
ముఖ్యమంత్రి చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవనం వచ్చిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకుగ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డితోపాటు అధికారులు,గ్రామ ప్రజలు,పార్టీ నేతలు అపూర్వ స్వాగతం పలికారు. బోనాలు,బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువు వద్దకు చేరుకుని శ్రీ కనకదుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యేతోపాటు పార్టీ నేతలు,అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగకు విశేష ఆధరణ లభించిందన్నారు. తెలంగాణలో నాడు ఎండిన చెరువులు నేడు నిండుకుండల్లా తలపిస్తున్నాయని, మిషన్ కాకతీయ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.అనంతరం పార్టీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనియాడారు. ఆర్డీవో గోపిరామ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,ఎన్ఆర్ఐ మునుకుంట్ల



తిరుమల్‌రెడ్డి మండల రైతుబంధు అధ్యక్షుడు మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, ఎంపిడిఓ ఆర్‌కె శర్మ,పార్టీ నేతలు కడారి తిరుపతయ్య, కడారి సైదులు,నీటిపారుదలశాఖ అధికారులు,నాయకులు,ప్రజలు, భారీఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

దేవరకొండ,8జూన్,(ప్రభాతవార్త):
దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని అన్నిమండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని



ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హామీ ఇచ్చారు.గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులంతా ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను కలిసి సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రెస్ అకాడమి ద్వారా జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తు చేశారు. జర్నలిస్టుల వినతికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. టియు డబ్ల్యూజె 143 డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం డివిజన్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పీర్ల కొట్టం రేకులు ఈదురు గాలుకు గాలిలో .

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షం, ఈదురు గాలులకు వలిభాష పీర్ల కొట్ట రేగులు ఎగిరి పడి పక్కన ఉన్న ఇంటిపై పడ్డాయి. బుధవారం రెడ్లరేపాక, గురువారం వలిగొండ పట్టణంలో భారీ ఈదురుగాలులు వీచడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వలిభాష పీర్ల కొట్టాన్ని దాతలు ముందుకు వచ్చి పక్క నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం స్పందించి అయిన నూతన పార్టీ కొట్టం ఏర్పాటు చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## యాదాద్రి ఎగ్జిక్యూటివ్‌ను ఇంజనీర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత రామన్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షులు, యాదాద్రి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావును గురువారం బీఆర్ఎస్ నాయకులు కందుల రామన్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఘనసన్మానం చేశారు.

## టీఏఎస్‌సీఏ యాదగిరిగుట్ట మండల నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా ధీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శిగా రాగి సహదేవ్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి అన్నదానసత్రం భవనంలో గురువారం మార్గం యాదగిరి అధ్యక్షతన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టీఏఎస్‌సీఏ) యాదగిరిగుట్ట మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఆ కమిటీ జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశం పర్యవేక్షణలో జరగగా మండల సంఘం అధ్యక్షులుగా ధీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శి రాగి సహదేవ్, సంయుక్త కోల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదుపరి సమావేశంలో పూర్తి కార్యవర్గమును ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వయో వృద్ధుల సంక్షేమం అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కొండమల్లేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు మంథ సత్యనారాయణ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని పాతవూరులో హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నైపుణ్యం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేస్తున్నట్లు తెలిపారు. బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందన్నారు. మన ఊరు-మన బడి మన బస్తీ-మన బడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొర్ర లోక్యానాయక్, నల్లా నర్సింహా, అక్కిరెడ్డి, ఈదయ్య, జగదీష్, లింగారెడ్డి, కలమ్మ, సరస్వతి, ఉమామహేశ్వరి, సైదానాయక్, పిజె నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

## ఆలయ అభివృధ్ధికి విరాళం అందజేత

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

మండలంలోని అమ్మనబోలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ ఆపమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మమక్షత్సవానికి నకిరేకల శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిధిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.50 వేల రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అభివృద్ధి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి



కరుణాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరాలు

*చౌటుప్పల్, జూన్ 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ వ్యాప్తంగా గత వంద రోజుల పాటు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించిన వైద్యుల సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా ఉన్న 20 వార్డుల్లో వంద రోజుల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిన వైద్యులను, సిబ్బందిని గురువారం ముగింపు సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ కంటి చూపు లోపం ఉండకూదన్న లక్ష్యంతో సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చాడన్నారు. మున్సిపాలిటీలో మొత్తం 13781 మందికి కంటి పరీక్షలను నిర్వహించి రూ.1797 కంటి అద్దాలను పంపిణీ చేశామన్నారు. కంటి చూపు కోసం వైద్యుల సూచన మేరకు మరో 1293 మందికి అద్దాలను పంపిణీ చేశామన్నారు. 762 మందికి క్యాట్రాక్టు ఆపరేషన్ల కోసం నిర్ధారించారని, మరో 7106 మందికి కంటి పరీక్షలు నిర్వమించి అందత్వం లేనట్లుగా నిర్ధారించారన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. కంటి వైద్య శిబిరాల సమయంలో వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆర్పీలు, శానిటేషన్ సిబ్బందికి, అధికారుకలు



ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, పిఎస్‌సి వైద్యాధికారి డా॥కాటం రాజు, నాయకులు చోటేబాబా, జహంగీర్, సిబ్బంది తదితరులున్నారు.

# తెలంగాణలోని గ్రామాలకు జలకళ తెచ్చిన ఘనుడు కేసీఆర్

*పెద్దఅడిశర్లపల్లి,జూన్08,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు జలకళ తెచ్చిన ఘనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం నాడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారులు సంయుక్తంగా కలిసి చెరువుల ఆనకట్టల వద్ద ప్రత్యేకమైన పూజలు నిర్వహించి రైతులతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్,నీటిపారుదలశాఖ ఆద్వర్యంలో చెరువుల వద్ద ప్రత్యేక పూజలు,గ్రామ దేవతలకు బోనాల సమర్పణ,తంగెడు పూలతో ఏర్పాటు చేసిన బతకమ్మలతో మహిళలు దశాబ్ది ఉత్సవాలలో ఘనంగా పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలోని సమావేశంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామగ్రామాన చెరువుల పున:రుద్దరణ వంటి పనులు చేపట్టి గ్రామాలలో రైతులకు సాగునీరు అందించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమా పథకాలు చేపట్టిన్నారు అని అన్నారు.మండలంలో 21 వ రోజులు కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరు బాగాస్వాములు అయి విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్



ప్రవేశపెట్టిన సంక్షేమా పథకాలు దేశాన్నికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఈ శిలా ౖ స్థానిక సర్పంచ్ గోర్లసైదమ్మశ్రీనివాస్,రైతు సమన్వయసమితి సభ్యులు పాల్వాయి రంగారెడ్డి,బీసీసెల్ మండల అద్యక్షులు బోడ్డుపల్లి మహేందర్,నాయకులు బొల్లిగోర్ల కొండల్,జానారెడ్డి,శివశంకర్, మల్లయ్య,రవి,కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో రాణించాలి - ప్రియదర్శిని మేడి

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

యువత స్వయం ఉపాధితో ఆర్ధిక పరిపుష్టిని సాధించి అన్ని రంగాలలో రాణించాలని బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియదర్శిని మేడి అన్నారు.గురువారం నార్కట్‌పల్లి హైద్రాబాద్ బైపాస్ వద్ద చిరుమర్తి అంజి, జానీలు నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ బకెట్ టీ స్టాల్ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.యువత స్వయం ఉపాధితో ముందుకు సాగడమే కాకుండా నలుగురికీ ఉపాదిని చూపించాలని అన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్, కేతెపల్లి మండల అధ్యక్షుడు ఎడ్ల విజయ్, సునీత, ఆదిమల్ల గణేష్, వినయ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# మరో పురస్కారాన్ని అందుకున్న నేస్తం

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

ఆపన్నులకు సహాయ సహకారాలను అందిస్తూ నిత్యం సేవా కార్యక్రమాలను ముఖ్యంగా విద్యాపరమైన సేవా కార్యక్రమాలతో పేదలకు పెన్నిధిగా నిలుస్తున్న నేస్తం స్వచ్ఛంధ సువా సంస్థను మరో పురస్కారం వరించింది.సేవా రంగంలో విశిష్ట కృషి చేసిన వారికి అందించే కళా వేదిక సేవ 57వ వార్షికోత్సవం 2023 పురస్కారాన్ని గురువారం హైద్రాబాదులోని రవీంద్ర భానతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.జి.లింగంగౌడ్ అందుకున్నారు.కళావేదిక కార్యదర్శి భవన రాయవరపు, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రావు, సంగీత దర్శకులు గాయకులు కుంచె రఘు, మాజి టూరిజం శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గురప్త, సినీ ఇన్‌ఫ్రా ఎండి శ్రీనివాస్‌లు లింగంగౌడ్‌కు ఈ పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ఓ అధ్యక్షుడు లింగం గౌడ్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలి - ఉషయ్య

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

కేవలం ఉచితాల మీద ఆధార పడకుండా యువత తమ స్వశక్తితో తమకు వచ్చిన కళను పెట్టుబడిగా మార్చుకుని వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.గురువరాం మండల కేంద్రానికి చెందిన చిరుమర్తి అంజి నార్కట్‌పల్లి బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన చాయ్ బకెట్ టీ స్టాల్‌ను ప్రారంభించి మాట్లాడారు.వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, యువజన కాంగ్రెకస్ నాయకులు జిల్లా చిన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజి జడ్‌పిటిసి

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ గురువారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, గ్రామస్థులు , ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# నాభిశిలా ప్రతిష్టా మహోత్సవంలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*



మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో నిర్వహించిన నాభిశిలా ప్రతిష్టా మహోత్సవానికి నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిధిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామదేవతల కృప ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త*

మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠా ఉత్సవాలలో మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో ప్రతీ ఒక్కరు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని గ్రామ దేవతలను ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు , ఆయన అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూన్ 8 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చెరువుల వద్ద పండుగ జరుపుకోవడం ఎంతో అనందం కలిగిస్తుంది : కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి





**హాలియా, ప్రభాతవార్త. జూన్ 8 :**

నిండు కుండలను తలపిస్తున్న చెరువుల వద్ద పండుగ జరుపుకోవడం ఎంతో అనందం కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఊరూరా చెరువుల పండుగలో భాగంగా అనుముల మండలంలోని చింతగూడెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ బొడ్రాయి వద్ద జిల్లా కలెక్టర్ పూజలు నిర్వహించగా కోలాటాలతో, బతుకమ్మలతో గ్రామస్థులు స్వాగతం పలికి స్వచ్ఛందంగా తరలివచ్చి భాగస్వాములు అయ్యారు. గ్రామ కూడలి నుంచి డప్పు వాయిద్యాలు, బోనాలు, బతుకమ్మలతో ప్రదర్శనగా గ్రామ చెరువు వద్దకు చేరుకున్నారు. అదే విధంగా పాలెం గ్రామం, కలగల్ మండలం ఇస్లాంనగర్‌లో, నిడమనూరు గ్రామంలో వారు చెరువుల పండుగల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల్లో నీళ్ల, ఉంటేనే అందరి బతుకులు బాగుంటాయని, రైతులకే కాకుండా మత్స్య కార్మికులకు, రజకులకు వివిధ వర్గాల వారికి ఉపాధి మెరుగవుతుందని, ప్రజల అవసరాలకు సరిపడ నీటి వసతి లభిస్తుందని బావించి మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల్లో పూడిక తీత, కట్టలు, తూములు మరమ్మతులు వంటి అధునీకరణ పనులు జరిపించారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 844 గ్రామ పంచాయతీ చెరువుల్లో ఊరూరా చెరువుల పండుగలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 5 నెలల్లో అధికారంలోకి కాంగ్రెస్ : భట్టి విక్రమార్క



**చందంపేట, 8 జూన్, ప్రభాతవార్త:** 5 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ,సిఎం కెసిఆర్, మంత్రులు, కెటిఆర్, వారితాత ముత్తాతలు వచ్చినా కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా సత్తా, దమ్ము, ధైర్యం వారెవరికీ లేదని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా గురువారం 84వ రోజు దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం డిండి నక్కలగండి ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం పాదయాత్ర శిభిరం వద్ద నిర్వాసితులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ను గెలిపించేందుకు ప్రజలు సిద్దమయ్యారని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నీటి పారుదల వారోత్సవాలు చేసే అర్హత బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. కొట్లాడి రాష్ట్రం తెచ్చుకుంది నీళ్లకోసమని, తొమ్మిది సంవత్సరాలుగా నీళ్ల తీసుకురాకుండా బిఆర్ఎస్ పెద్దలు ఏం చేస్తున్నారని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాకు కాంగ్రెస్ ఎం చేసిందో, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏం చేశారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నిల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని అన్నారు. ప్రాజెక్టుల్లో భూములు కోల్పతున్న నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చట్టబద్దంగా భూబాధితులకు పంపిణి చేసి అన్ని హక్కులు

### నక్కలగండి ప్రాజెక్టును పరిశీలించిన బట్టి

కల్పిస్తామన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని, ప్రజల కోరికలను ఈ పాలకులు నెరవేర్చాలని, లేకుంటే కాంగ్రెస్ ఆంధోళన చేస్తుందని బట్టి హెచ్చరించారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్ ఫర్ చేంజ్ పాద యాత్ర రాష్ట్రంలో ఒక ప్రజా ఉధ్యమంలా మారిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలన్నింటిని ప్రజలు పాద యాత్ర దృష్టి తీసుకువచ్చి వివరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, దేవరకొండ మాజి ఎమ్మెల్యేలు బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, బిల్యా నాయక్, డాక్టర్ రవినాయక్, కిషన్‌నాయక్, రమేష్ నాయక్, ఎంపిపి పార్వతి చందునాయక్, జెడ్పీటిసి బుజ్జి, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# సందడి లేని చెరువుల పండుగ

### నేతల మద్య విభేదాలు

### హాజరు కాని ప్రజాప్రతినిదులు పార్టీ శ్రేణులు

### అధికారులు లేకపోతే అట్టర్ ప్లాప్



**ఆత్మకూర్ఎస్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా గురువారం మండల పరిధిలోని 16 గ్రామాల్లో చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖతోపాటు అన్ని శాఖల అదికారులు అంగన్వాడి ఆశ కార్యకర్తలు సమబావన సంఘాలు గ్రామస్థాయి సిబ్బంది ప్రజాప్రతినిధులు హాజరుకావాల్సి ఉంది కొన్ని గ్రామాల్లో నేతల మధ్య విభేదాలు ఉత్సవాలకు నిరుత్సాహపరుస్తున్నాయి. మండల కేంద్రంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత సర్పంచ్ వీరారెడ్డి ఎంపీటీసీ వెంకటరెడ్డి నాగలక్ష్మీ అదేవిధంగా మరికొన్ని గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. కట్ట మైసమ్మ పూజలు బోనాలు బతుకమ్మలు ఆటలతో చెరువుల పూజ నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదో సంవత్సరం లోకి అడుగుపెతున్న సందర్భంగా జూన్ 2 నుండి దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ దశాబ్ది ఉత్సవాలు 20 రోజులు నిర్వహించాల్సి ఉండగా ఈ ఉత్సవాలకు పార్టీ నేతల్లో సుముఖత కనిపిచడం లేదు. ఆత్మకూర్ఎస్ మండలలో ఈ నెల 7న లక్షల మందితో కాళేశ్వరం గంగా హారతి కార్యక్రమం మంత్రి జగదీష్‌రెడ్డి కోటి నాయక్ తండా వద్ద చేపట్టారు. మంత్రి హాజరవుతున్నారని హాడావుడి చేసిన ప్రజా ప్రతినిదులు పార్టీ శ్రేణులు తర్వాత మిగతా కార్యక్రమాలకు విముఖత చూపుతున్నారు. జూన్ 2 నుండి ప్రారంభమైన దశాబ్ది ఉత్సవాలు మండలంలో కనిపిండచం లేదు. గురువారం మండలంలోని 16 గ్రామాల్లో చెరువుల పండుగ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. చెరువు కట్టపై కట్టమైసమ్మకు పూజ నిర్వహించి బతుకమ్మ బోనాలతో ఉత్సవాలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో అంగన్వాడి, సమ బావన, ఆశా కార్యకర్తలు మాత్రమే కనిపించారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత సర్పంచ్ వీరారెడ్డి ఎంపీటీసీ వెంకటరెడ్డి తప్ప వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు హాజరు కాలేదు. అదేవిధంగా మరికొన్ని గ్రామాల్లోనూ పండుగకు స్పందన కరువైంది. మంత్రి జగదీష్‌రెడ్డి దశాబ్ది ఉత్సవాల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉత్సహపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేసినప్పటికీ కిందిస్థాయి పార్టీ నేతల్లో ఉన్న విబేదాలు నిరుత్సాహానికి గురి చేస్తున్నాయి. మరో 12 రోజులు ఉత్సవాలో నిర్వహించాల్సి ఉండాలి ఉన్న విబేదాలు కారణంగా దశాబ్ది ఉత్సవాలు ప్రజల్లో అసంతృప్తిని మిగిల్చే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### నేడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

# నల్లగొండ జిల్లా పర్యటన

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం నల్లగొండ జిల్లా పర్యటిస్తారు. ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కాలేజీలో నిర్వహిస్తున్న షిప్ ఫుడ్ ఫెస్టివల్‌లో వివిధ రకాల చేపలతో చేసిన వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు. అక్కడి నుండి 11 గంటలకు నకిరేకల్ మండలం పరిధిలో గల పాలెంలోని శ్రీ కూర్మగిరి సుందర లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 11.30 గంటలకు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయం ప్రక్కన గల స్టేడియం గ్రౌండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 100 మంది లబ్దిదారులకు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్‌రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి గొర్రెల యూనిట్లను అందజేస్తారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు ఇతర ప్రజా ప్రతినిధులు, గొర్రెల పెంపకందారుల సొసైటీల ప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొంటారు.